నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
1
మహబూబ్‌నగర్
శుక్రవారం | ఏప్రిల్ 05, 2024 | www.navatelangana.com

నేడు ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా 41వ మహాసభ

నవతెలంగాణ-మహబూబ్ నగర్



మహబూబ్‌నగర్ జిల్లా ఎస్ఎఫ్ఐ 41వ జిల్లా మహాసభ తెలంగాణ చౌరస్తా రెడ్ క్రాస్ బిల్డింగ్ లో నిర్వహించనున్నట్టు ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్ అన్నారు. జిల్లా కేంద్రంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యాలయంలో గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మహాసభలో విద్యారంగంలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై భవిష్యత్ కార్య చరణను రూపొందిస్తామని తెలిపారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా తెలంగాణ ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ఎల్‌మూర్తి,యూటీఎఫ్ రాష్ట్ర కోశధికారి కిష్టయ్య, జిల్లా నాయకులు హాజరౌవుతున్నట్టు తెలిపారు.ఈ మహాసభకు వివిధ మండల కేంద్రాల నుంచి 100 మంది ప్రతినిధులు హజరౌతున్నట్టు పెర్కొన్నారు. ఎస్ఎఫ్ఐ 41వ మహాసభకు ఎస్ఎఫ్ఐ నాయకులు తప్పక హజరై విజయవంతం చేయాలని వారు పిలుపునిచ్చారు.

రంజాన్ ఈద్గా ఏర్పాట్లను పరిశీలన

నవతెలంగాణ- మహబూబ్‌నగర్



రంజాన్ పండుగ ముగింపు సందర్భంగా ఈద్గాకు వచ్చే ముస్లిం సోదరుల కోసం కులమతాలకు అతీతంగా రంజాన్ ఏర్పాటు చెయ్యాలని మున్సిపల్ చైర్మన్ ఆనంద్ గౌడ్ అన్నారు. గురువారం ఈద్గా దగ్గర జరుగుతున్న ఏర్పాటులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో కంటే ముమ్మరంగా ఈద్గా ఏర్పాట్లు చేయాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ షబ్బీర్ సీరాజ్ ఖాద్రీ , ఉమర్ గారు, చిన్న , ఎడగ చైర్మెన్ తక్కి ఇతర మైనారిటీ సోదరులు పాల్గొన్నారు.

కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

- బంజారా కాంగ్రెస్ దీవేన యాత్రకు తండాల్లో విశేష స్పందన
- ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లింగం నాయక్



నవతెలంగాణ-మహబూబ్ నగర్

కేంద్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ఆదివాసీ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు లింగంనాయక్ అన్నారు.మహబూబ్‌నగర్ మండల ఎస్టీసెల్ అధ్యక్షుడు తులసిరాంనాయక్ ఆధ్వర్యంలో వెంకటాపూర్ గుట్టతండా, రేగడిగడ్డతండా, మాచన్ పల్లి తండాల్లో గురువారం బంజారా కాంగ్రెస్ దీవెన యాత్ర చేపట్టారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న లింగంనాయక్ మాట్లాడుతూ ఆదివాసీ కాంగ్రెస్ ఆధ్వర్యంలో చేపట్టిన బంజారా దీవెన యాత్రకు తండాల్లో గిరిజనుల నుంచి విశేష స్పందన లభిస్తున్నట్లు తెలిపారు. గిరిజనులు, ఆదివాసీల సంక్షేమానికి పాటుపడింది కాంగ్రెస్ ప్రభుత్వాలేనని అన్నారు. ఆనాడు ఇందిరమ్మ హయాంలో గిరిజనులకు రిజర్వేషన్లు కల్పించి వారికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన ఘనత కాంగ్రెస్ పార్టీకే దక్కుతుందన్నారు. కేంద్రంలోని బీజేపీ గిరిజనుల సంక్షేమానికి చేసిందేమిలేదని అన్నారు. కేవలం ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి రాజకీయాలు చేస్తున్నారని ఆరోపించారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీకి గిరిజనులు తమ ఓటు ద్వారా బుద్ధిచెప్పాలని కోరారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజాప్రభుత్వం ఉందన్నారు. అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. దీవెన యాత్రలో రాష్ట్ర ప్రభుత్వం అమలుచేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరిస్తున్నట్లు తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో మహబూబ్‌నగర్ కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి వంశీచంద్ రెడ్డి గెలుపులో ఆదివాసీలు, గిరిజనులు కీలకపాత్ర పోషించాలని కోరారు.కార్యక్రమంలో మండల అధ్యక్షులుతులసిరాంనాయక్,నాయకులుహరినాయక్,రాంచందర్ నాయక్,లక్ష్మణ్‌నాయక్,మోహన్‌లాల్,రామునాయక్,లలితాబాయి తదితరులు పాల్గొన్నారు.

ఉచిత కరాటే శిబిరాల పోస్టర్లు ఆవిష్కరణ



నవతెలంగాణ-మహబూబ్‌నగర్

కింగ్ షోటోకాన్ కరాటే డూ ఇండియా ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో ప్రతి ఏడాది ఏర్పాటు చేయనున్న వేసవి ఉచిత కరాటే శిక్షణ శిబిరాల పోస్టర్లను గురువారం జిల్లా కేంద్రంలో ప్రముఖ సినీ హీరోసుమన్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ కరాటే మార్షల్ ఆర్ట్స్ నేర్చుకోవడం వల్ల దేహదారుఢ్యంతోపాటు మానసికంగా ఎదగవచ్చని అన్నారు. ఉచిత వేసవికరాటే శిక్షణ శిబిరాలు నిర్వహిస్తున్న జహంగీర్ పాషా ఖాద్రీని అభినందించారు. ఫౌండర్ జహంగీర్ పాషా ఖాద్రీ మాట్లాడుతూ కింగ్ షోటోకాన్ ఆధ్వర్యంలో గత 25 ఏళ్ల నుంచి వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఏడాది 26వ వేసవి ఉచిత కరాటే శిక్షణా శిబిరాలను జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ రోడ్డు స్కూల్ ఆవరణ, షాసాబ్ గుట్ట లోని ఆల్ నూర్ స్కూల్లో వచ్చే నెల 2 తేదీ నుంచి జూన్2 వరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.శిక్షణా శిబిరాలను విద్యార్థులు, యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు.శిక్షణ శిబిరాల్లో కరాటే, కిక్ బాక్సింగ్, జూడో, బాక్సింగ్,, యోగా,సెల్ఫ్ డిఫెన్స్, ఫిజికల్ ఫిట్నెస్ పై శిక్షణ అందజేస్తామని తెలిపారు. శిక్షణ అనంతరం బెల్ట్ గ్రేడింగ్ పరీక్షలు నిర్వహించి సర్టిఫికెట్లు అందజేస్తామని తెలిపారు. కార్యక్రమంలో ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణులు లక్ష్మణ్, కరాటే మాస్టర్లు తాజుద్దీన్, కేశవ్ గౌడ్, సీనియర్ కరాటే విద్యార్థి అర్ష జమీల్ తదితరులు పాల్గొన్నారు.

కష్టాల్లో మిర్చి రైతు

ఘాటు నశాలానికి ధర పాతాళానికి అన్నట్లుగా మిర్చి రైతుల స్థితి. మిర్చి దిగుబడి తగ్గి ధర పతనం కవడంతో రైతులు పుట్టెడు కష్టాల్లో ఉన్నారు.ఉమ్మడి జిల్లాలో అత్యధికంగా సాగు చేసే వ్యాపార పంటల్లో పత్తి తర్వాత మిర్చి పంటను వేస్తారు.ఖరీఫ్‌లో సాగుచేసిన పత్తి పంట వార్షాబావం వల్ల 20 శాతం అయినా పంట చేతికి రాలేదు. పత్తి సాగులో వచ్చిన నష్టాల నుంచి బయట పడాలని మిర్చి పంటను రైతులు సాగు చేశారు. మిర్చి పంట సాగుకు ఒక వైపు సాగునీరు మరోవైపు మార్కెట్ ప్రభావం వల్ల రైతులు తీవ్రంగా నష్టపోయారు. గతేడాది ఎకరాకు 30 క్వింటాళ్ల దిగుబడి వస్తే... ఈసారి కేవలం కేవలం ఆరు క్వింటాళ్లు మాత్రమే దిగుబడి రావడంతో రైతులు అనేక ఇబ్బందులు తెలిపారు. ప్రభుత్వం స్పందించి గిట్టుబాటు ధర ఇవ్వాలని పలు రైతు సంఘాల నాయకులు కోరుతున్నారు.

- ఘాటు నశాలానికి ధర పాతాళానికి
- కన్నీళ్లు పెడుతున్న మిర్చి సాగు రైతులు
- క్వింటాలుకు ధర 24 వేల నుంచి 6 వేలకు పతనం
- గత ఏడాదితో పోల్చితే నాలుగు రెట్లు తక్కువ
- మూడు రెట్లు పెరిగిన పెట్టుబడులు
- గిట్టుబాటు కాని సాగుతో అప్పుల్లో కూరుకపోతున్న మిర్చి రైతులు
- మిర్చి రైతులను ప్రభుత్వమే ఆదుకోవాలి : రైతు సంఘం



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి

ఉమ్మడి జిల్లాలో మిర్చి పంటను నల్లరేగడి ,ఎర్ర భూముల్లో సాగు చేస్తారు. ముఖ్యంగా వనపర్తి, నాగర్‌కర్నూల్, మహబూబ్‌నగర్ జిల్లాల పరిధిలో మిర్చి పంటను సాగు చేస్తారు. ప్రతి ఏటా 2 లక్షల ఎకరాల మిర్చి పంటను సాగు చేసేవారు. అయితే ఈసారి వార్షాబావం వల్ల సాగు లక్షా 50 వేల ఎకరాలకే పరిమితమైయ్యింది. అదేవిధంగా వేసిన పంటలోనూ... 50 శాతం నీళ్ల లేక ఎండిపోయింది.దీంతో రావల్సిన దిగుబడి రాలేదు.2023లో ఎకరాకు 25 నుంచి 30 క్వింటాళ్ల దిగుబడి వచ్చేది. ధర క్వింటాళుకు రూ. 20 నుంచి 24 వేలు పలికింది. ఈ ఏడాది మిర్చి పంట పరిస్థితి దారుణంగా ఉంది. ఎకరాకు 10 నుంచి 12 క్వింటాళ్లకు మించి దిగుబడి రాలేదు. ఇక ధర పరిస్థితి మరీదారుణంగా ఉంది. క్వింటాళుకు రూ. 6 వేల నుంచి 12 వేలకు మించి రావడం లేదు. గతంతో పోల్చితే ధరలోనూ... దిగుబడిలోనూ... సగానికంటే తక్కువగా ఉండటంతో రైతులు అప్పుల్లో కూరుకపోతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా తెలకపల్లి మండల పరిధిలో 1500 ఎకరాలలో మిర్చి పంటను సాగు చేశారు. కాల్వల నీళ్ల ఆదారంగా సాగు చేసిన మిర్చి పంట నీళ్ల రాక మధ్యలోనే ఎండిపోయింది.



తాళ్లపల్లి గ్రామానికి చెందిన చంద్రయ్యకు చెందిన 2 ఎకరాల మిర్చి తోట ఎండిపోయింది. తాడూరు మండలం గుంత కోడూరు గ్రామానికి చెందిన చింతకాయల వెంకటేష్‌కు చెందిన నాలుగు ఎకరాల మిర్చి తోట ఎండి ఒరుగయ్యింది. జిల్లా వ్యాప్తంగా రైత సంఘాలు చెప్పిన ఆధారాల ప్రకారం రూ.10 వేల ఎకరాలకు పైగానే ఎండి పోయింది. లక్ష ఎకారాలలో పంట పాక్షికంగానే వచ్చింది. జరిగిన నష్టాన్ని ప్రభుత్వమే భర్తీ చేయాలని రైతు సంఘాల నాయకులు కోరారు.



రైతులు బాగుంటేనే వ్యాపారాలు జరుగుతాయి.

మిర్చి రైతులకు గిట్టుబాటు ధర ఉండాలి. గత ఏడాది క్వింటాళ్లకు రూ. 30 వేలు ఉంటే ఈసారి కేవలం రూ 6 వేలకే పరిమితమైయ్యింది. ఇటు దిగుబడి తగ్గి అటు ధర లేకుండా రైతుల మనుగడ ఎలా ఉంటుంది. మా వ్యాపారాలు సైతం రైతుల మీదనే ఆధార పడి చేస్తున్నాం. అందుకే ప్రభుత్వమే మద్దతు ధర పెంచాలి.

బాల్‌రాజ్,పర్టీలైజర్ యజమాని నాగర్‌కర్నూల్



గిట్టుబాటు ధర కల్పించాలి.

మిర్చి రైతుల పరిస్థితి దయనీయంగా మారింది.ఈ ఏడాది దిగుబడి భారీగా తగ్గింది. దీంతో ధర కూడా పతనం అయ్యింది.రైతులను ఆదుకోవడానికి కనీస మద్దతు ధరఇవ్వాలి. క్వింటాళకు రూ.18 వేలు ఇస్తే..బాగుంటుంది.లేనిచో రైతులు అప్పుల్లో కూరుక పోతారు.ఇప్పటికే ఖరీఫ్‌లో వేసిన పంటలకు దిగుబడి రాక అప్పుల్లో ఉన్నారు.

శ్రీనివాసులు, రైతు సంఘం జిల్లా కార్యదర్శి,నాగర్‌కర్నూల్

ఆపద ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటా

- సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి



నవ తెలంగాణ- మహబూబ్ నగర్ ప్రాంతీయ ప్రతినిధి

ఆపద ఉన్న ప్రతి కార్యకర్తకు అండగా ఉంటానని సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి అన్నారు.కల్వకుర్తి నియోజకవర్గంలోని ఆమనగల్, వెల్దండ,కల్వకుర్తి మండలాల్లో ఆయన విస్తృతంగా పర్యటించి కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తలను పరామర్శించారు. ఈ సంద్భంగా సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ కల్వకుర్తి మండలం పంజుగుల గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్త పర్యపాకుల రమేష్ నుగుండూర్ గ్రామ మాజీ సర్పంచ్ వెంకటయ్య గార్ల పరామర్శించారు. వీరితో పాటు వెల్దండ మండలం గానుగట్టు తండా కార్యకర్త తరుణ్ స్వామి సోదరుడినిరాఘాయిపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన మెండే మల్లేష్ కుటుంబసభ్యులను పరామర్శించారు.అదే విధంగా ఆమనగల్ మండలం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు అండేకర్ రాజశేఖర్ కుమారుడు అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్న విషయం తెలిసి వారిని పరామర్శించారు. ఏ సమయంలో నైనా అందుబాటులో ఉంటానని భరోసానిచ్చారు.

కార్యకర్తలు ఎవరు ఏ ఇబ్బం దులలో ఉన్న అండగా ఉంటూ ఎల్లప్పుడ అందుబాటులో ఉంటానని తెలిపారు. ప్రతి కార్యకర్తని కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో...నాగర్ కర్నూల్ జిల్లా ఉపాధ్యక్షులు సుంకిరెడ్డి వరప్రసాద్ రెడ్డి ,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు అనిల్ గౌడ్,మాజీ మండల అధ్యక్షులు మండ్లి రాములు,కల్వకుర్తి మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బాలరాజు,మాడుగుల మండల అధ్యక్షులు దళపతి గౌడ్,శ్రీరాములు,నరేందర్ గౌడ్,యూసఫ్ బాబా,శ్రీనివాస్‌రెడ్డి,కొండల యాదవ్,రమేష్ నాయక్,రమేష్ గౌడ్,మల్లయ్య,గోవింద్,ప్రతాప్ రెడ్డి,రవి,అంజి,వినోద్ రెడ్డి,రాఘవేందర్,మహేష్ మరియు స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.


కార్పొరేట్ వల

- ఇంటర్మీడియట్లో అడ్మిషన్ల వేట
- జిల్లాలో తిష్టవేసిన కార్పొరేట్ కాలేజీల ఏజెంట్లు
- స్థానిక స్కూల్లో యజమానులతో కుమ్మకు
- కార్పొరేట్ కాలేజీల కమిషన్ల మాయాజాలం

కార్పొరేట్ కాలేజీల యజమానులు విద్యను అంగడి సరుకుగా మార్చేశాయి. నాణ్యమైన విద్యా పేరుతో విద్యా దోపిడీకి ఈ ఏడాది కూడా తేరా లేపాయి. ర్యాంకులు ఆశాజ్యోతి విద్యార్థుల తల్లిదండ్రులకు గాలం వేస్తున్నాయి. రాష్ట్రంలో కొన్నేళ్లుగా విద్యలో ఏకచేత్రాత్పత్యం నడిపిస్తున్న కొన్ని కార్పొరేట్ కాలేజీలు ఈ ఏడాది కూడా అదే ఆదిపత్యం కొనసాగించేందుకు ప్రయత్నాలు సాగిస్తున్నాయి. కాలేజీ బ్రాండ్ పేరుతో తల్లిదండ్రులకు బురిడీ కొడుతూ ప్రతి ఏడాది కోట్లాది రూపాయలు కొల్లగొడుతున్నాయి.ఈ ఏడాది కూడా కార్పొరేట్ వల ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా తమ ఏజెంట్లను రంగంలోకి దింపాయి. జిల్లాల పదవ తరగతి పరీక్షలు ముగిసి వారం రోజులు గడవకముందే కార్పొరేట్ ఏజెంట్లు అసత్య ప్రచారాలతో అడ్మిషన్లే లక్ష్యంగా పనిచేస్తున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం జూన్ 2వ తేదీ వరకు అడ్మిషన్లు చేసుకుంటే చర్యలు ప్రచారం తప్ప అచరణలో ఎక్కడ కనిపించడం లేదు. ప్రతి ఏడాది 15 నుండి 20 శాతం మంది విద్యార్థులు ఈ జిల్లాను వదిలి కార్పొరేట్ కాలేజీలలో చేరుతున్నారు. ఏడాదికి 20 నుంచి 30 కోట్ల రూపాయలు ఒక్క కార్పొరేట్ కాలేజీలు తమ ఖాతాలో వేసుకుంటున్నట్లు పలువురు విద్యావేత్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. కర్పొరేట్ కాలేజీల విద్యా దోపిడీపై ప్రత్యేక కథనం

నవ తెలంగాణ మహబూబ్ నగర్

మహబూబ్ నగర్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ ప్రైవేటు పాటశాల లో ఈ కలిపి ఈ ఏడాది పదవ తరగతి పరీక్షలను 45063 రాశారు. ప్రతి ఏడాది మాదిరిగానే జిల్లా నుండి ఉన్నత మధ్య తరగతి కుటుంబాల నుండి తమ పిల్లలకు మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో నాణ్యమైన ఇంటర్ విద్య కోసం కార్పొరేట్ కాలేజీలను సంప్రదిస్తారు. దీనికి తోడు కార్పోరేట్ కాలేజీల ఏజెంట్లు జిల్లా డివిజన్ కేంద్రాలలో లార్జిలను అద్దెకు తీసుకొని గుట్టుచప్పుడు కాకుండా అడ్మిషన్లను ప్రారంభించారు. ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలల చదివే విద్యార్థుల పూర్తి సమాచారం, వారి తల్లిదండ్రుల ఫోన్ నెంబర్లు పక్కన సేకరించి వారిని సంప్రదిస్తున్నారు. వారి మాయ మాటలకు మోసపోయిన కొంతమంది పేద విద్యార్థుల తల్లిదండ్రులు చదువు కోసం ఆస్తులు అమ్మడం తాకట్టు పెట్టడం జరుగుతుంది. హైదరాబాద్ విజయవాడ గుంటూరు తిరుపతి మెట్రో నగరాల లో ఈ కార్పొరేట్ కాలేజీల దందాలు విపరీతంగా సాగుతున్నాయి. తప్పులు జరిగితే రక్షించుకునేందుకు అధికారంలో ఉన్న బడా రాజకీయ నాయకులను పార్ట్నర్స్ గా చేసుకొని దోపిడీకి తెగబడుతున్నాయి. స్థానికంగా ఉండే ప్రభుత్వ పాఠశాలలోని కొంతమంది ఉపాధ్యాయులుప్రైవేటు పాఠశాల స్థానిక యజమానులు వారిచే కమిషన్లకు కక్కుర్తి పడి ఫలానా కార్పొరేట్ కాలేజీలు మీ పిల్లలను చేర్పిస్తే మంచి భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులకు నచ్చజెప్పిన ఘటనలు అనేకం జిల్లాలో జరుగుతున్నాయి. ప్రతి ఏడాది కార్పొరేట్ కాలేజీల్లో చేర్చిన వెంటనే వందల సంఖ్యలో విద్యార్థులు ఒత్తిడి తట్టుకోలేక ఆత్మ హత్యలు జరుగుతున్న సంఘటనలు అనేక మన కండ్ల ముందే కనిపిస్తున్నాయి. అప్పుడప్పుడు జరిగే ఆందోళనలు రాజకీయ నాయకుల అండతో బయటికి రాకుండా కార్పొరేట్ కాలేజీలు అన్ని రకాల జాగ్రత్తలు తీసుకుంటుంది. ప్రతి ఏడాది ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పదవ తరగతిలో చురుకైన విద్యార్థులకు ముందే గాలం వేసి అడ్మిషన్లు చేసుకోవడం ద్వారా ఈ జిల్లా నుండి ఒక అనధికార లెక్క ప్రకారం 15 నుండి 20,000 మంది విద్యార్థులు కార్పొరేట్ కళాజీలు చేరుతున్నట్లు పలువురు చర్చించుకుంటున్నారు.వీరి ద్వారానే ఆ కార్పొరేట్ కాలేజీలకు ప్రతి ఏడాది 20 నుండి 30 కోట్ల వ్యాపారం జరుగుతుందంటే పూర్తిగా ప్రభుత్వం నిఘ వేసి తెలిస్తే ఇంకా ఎన్ని కోట్ల వ్యాపారం ఉందో బయట పడుతుందని విద్యావేత్తలు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. ఉమ్మడి జిల్లా కేంద్రంలో కొన్ని ప్రైవేటు కాలేజీలు ఉన్నప్పటికీ కార్పొరేట్ కాలేజీలో తాకిడికి వీరు మార్కెట్లో నిలబడడమే పెద్ద కష్టంగా మారింది. పదవ తరగతిలో 2,3,4 ర్యాంకుల ఉధీన్ శాతంలో పాసైన విద్యార్థులను కార్పొరేట్ కాలేజీలకు దీటుగా విద్య బోధించి ర్యాంకులు సాధిస్తున్న సంఘటనలు జిల్లాలో ఉన్నాయి. తమ పిల్లలు కార్పోరేటు కాలేజీలో చదువుతూనే మంచి భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రుల బలహీనతను కొందరు విద్య క్యాష్ చేసుకొని కోట్ల వ్యాపారం సాగిస్తున్నారు. వేలాదిమంది విద్యార్థులు కార్పొరేట్ కాలేజీలో ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు రాస్తే వందల ర్యాంకులు మాత్రమే వస్తున్న విషయం తల్లిదండ్రులు గ్రహించాలని జిల్లాకు చెందిన విద్యావేత్తలు కోరుతున్నారు. పిల్లలకు కావలసింది ర్యాంకులు కాదని లోకజ్ఞానం ఉంటే తప్పక ఉన్నత శిఖరాలు చేరుతారని పలువురి అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. హెూటల్లు లాడ్జిల్లా కేంద్రంగా చేసుకొని అడ్మిషన్లు చేసుకుంటున్న కార్పొరేట్ ఏజెంట్లు అడ్డుకొని విద్యా వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలని పరువులు కోరుతున్నారు.



బహుజనులకు దక్కని సమానత్వం

- జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్

నవతెలంగాణ- తెలకపల్లి



బహుజనుల త్యాగాలతో ఏర్పాటైన తెలంగాణ రాష్ట్రం పరిపాలనలో మాత్రం బీసీ బహుజన కులాలకు పదవులు దక్కకుండా అగ్రవర్ణాల చేతిలో పరిపాలన ఉండి బీసీ బహుజనుల వర్గాలకు పదవుల విషయంలో సామాజిక న్యాయం లభించలేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 60 శాతం ఉన్న బీసీ బహుజనుల కులాలు కనీస పరిపాలన స్థానాలను ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేయకపోవడం దారుణమన్నారు. ఈ వైఖరి మార్చుకోవాలని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం నుంచి ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం వరకు బహుజన సంబండ కులాలు చేసిన ఆత్మబలిదానాల వల్ల తెలంగాణ రాష్ట్రానికి విముక్తి జరుగుతే వారికి కనీస సదుపాయాలు కనీస పదవులు, అసెంబ్లీ, ఎమ్మెల్సీ, పార్లమెంట్ స్థానాలలో పదవులు దక్కకపోవడం దారుణమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం నీళ్ల నిధులు నియామకాలతో మోసం చేసి గద్దెనెక్కి బహుజన కులాలను వెనుకబాటుకు గురి చేస్తే ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం స్వేచ్ఛ సమానత్వం ఆత్మగౌరవం పేరుతో అధికారంలోకి వచ్చి ఇందిరమ్మ పాలన పేరుతో మోసం చేస్తూ ఒకే సామాజిక వర్గానికి సంబంధించిన రెడ్ల రాజ్యం తీసుకొచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కుల్కచర్ల శ్రీనివాస్ బీసీ జన సైన్యం రాష్ట్ర అధ్యక్షులు సింగం నాగేష్ బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు గొడుగు మహేష్ ఎంబీసీ సంఘం రాష్ట్ర అధ్యక్షులు పి బడే సాబ్ గౌడ సంఘం కార్యదర్శి తిరుపతయ్యగౌడ్, మండల బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
వనపర్తి
శుక్రవారం | ఏప్రిల్ 05, 2024 | www.navatelangana.com

మైనార్టీల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి :ఎమ్మెల్యే

నవతెలంగాణ - పెబ్బేరు



తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుందని వనపర్తి ఎమ్మెల్యే తుడిమేఘా రెడ్డి అన్నారు. అన్నారు. గురు వారం రాత్రి స్థానిక మజీద్ దగ్గర ముస్లిం సోదరులకు రంజాన్ పవిత్ర మాసాన్ని పురస్కరించుకుని ఇఫ్తార్ విందుని ఇచ్చారు. తెలంగాణ ప్రభుత్వం మైనార్టీల అభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు. నెల రోజులపాటు ముస్లిం సోదరులు కాటోరమైన ప్రార్థనలతో ఉపవాసాలు ఉంటారని అన్నారు. ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు ఎమ్మెల్యే మెఘా రెడ్డి తెలిపారు.కార్యక్రమంలో జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ నాయకులు సురేందర్ గౌడ్ రంజిత్ కుమార్ కృష్ణ కుమార్ రెడ్డి దయాకర్ రెడ్డి ,రమణ ,షకీల్ రాములు యాదవ్, ,ముస్లిం పెద్దలు సోదరులు తదితరులు పాల్గొన్నారు.

జబ్బార్‌ను పరామర్శించిన జాన్ వెస్లీ

నవతెలంగాణ - వనపర్తి



వనపర్తి జిల్లా కేంద్రంలోని సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జబ్బర్ ను సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జాన్ వెస్లీ బుధ వారం ఆయన ఇంటికి వెళ్లి పరా మర్శించారు. గత కొంత కాలంగా నిమోనియాతో బాధ పడు తూ చికిత్స అనంతరం విశ్రాంతిలో ఉన్నారు. జబ్బార్ ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఆరోగ్యం పట్ల అశ్రద్ధ వహించరాదన్నారు. విశ్రాంతితోపాటు మంచి ఆహారం తీసుకోవాలని సూచించారు. పరామర్శించిన వారిలో సీనియర్ నాయకులు మహమూద్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్టా ఆంజనేయులు, బాల్ రెడ్డి పాల్గొన్నారు.

రేపు ఎం. రాములు సంస్మరణ సభ

నవతెలంగాణ - వనపర్తి



సీనియర్ కమ్యూనిస్టు నాయకులు, రిటైర్డ్ ఉపాధ్యాయుడు ఎం రాములు సంస్మరణ సభ శనివారం ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎం.డి. జబ్బార్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పుట్ట ఆంజనేయులు, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి. బాల్ రెడ్డి, వనపర్తి పట్టణ కార్యదర్శి డి. కురుమయ్య లు గురువారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. ఎం రాములు విద్యార్థి సంఘంలో, ఉపాధ్యాయ సంఘం లో, సైన్స్ ఉద్యమంలో, ట్రేడ్ యూనియన్లలో జిల్లా నాయకులుగా పనిచేశారని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఆయన ఒక విజ్ఞాన ఖనిఅని, వివిధ సంఘాల కార్యకర్తలకు శిక్షణ తరగతులు చెప్పిన మంచి మేధావి అని కొనియాడారు.. అలాంటి వ్యక్తి అనారోగ్య కారణంగా చనిపోవడం, ఆయన లేని లోటు వారి కుటుంబానికి, సీపీఐ(ఎం) పార్టీకి, ప్రజా సంఘాలకు తీరనిలోటని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ అభిప్రాయ పడిందని పేర్కొన్నారు. ఎం రాములు ఇంటి దగ్గర నిర్వహించే ఈ సంస్మరణ సభకు ముఖ్య అతిథిగా సీపీఐ(ఎం) కేంద్ర కమిటీ సభ్యులు బి. వెంకట్ హాజరవుతున్నారని తెలిపారు. కావున ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా సీపీఐ(ఎం) పార్టీ నాయకులు, కార్యకర్తలు, పార్టీ సభ్యులు, సానుభూతిపరులు, వివిధ ప్రజా సంఘాల కార్యకర్తలు ఈ సంస్మరణ సభకు హాజరుకావాలని వారు ఆ ప్రకటనలో కోరారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - వీపనగండ్ల

రైతుల సౌకర్యార్థం కోసం ప్రభుత్వం గ్రామాలల్లో వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని మండల మహిళ సమైక్య అధ్యక్ష కార్యదర్శులు శాంతమ్మ,శ్యామల ఏపీఎం బుచ్చన్న అన్నారు.మండల పరిధి లోని పుల్గర్ చర్ల, కల్వరల,రంగవరం,గోవర్ధనగిరి గ్రామాలలో మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను మండల మహిళ సమైక్య అధ్యక్ష కార్యదర్శులు శాంతమ్మ, శ్యామల ప్రారంభం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాలల్లో రైతుల సౌకర్యార్థం కోసం ప్రభుత్వం వరి కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు.దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలలో ధాన్యం విక్రయించాలని రైతులకు సూచించారు.ఈ కార్యక్రమంలో సీసీ వీరయ్య, అకౌంటెంట్ శ్రీలత, వివిధ గ్రామాల మహిళా సమైక్య అధ్యక్ష కార్యదర్శులు, వీవోఏలు రైతులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

వలస కూలీలకు ఓఆర్‌సి ప్యాకెట్ పంపిణీ



నవతెలంగాణ - పాన్‌గల్

పాన్గల్ మండల కేంద్రంలో ఇటుక తయారు చేస్తున్న వలస కూలీలకు ఓఆర్సి ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎండ తీవ్రతంగా ఉండడంతో ప్రతి ఒక్కరూ వడదెబ్బ తగలకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వలస కూలీలకు సూచించారు ఓఆర్ సి ప్యాకెట్లను ప్రతి ఒక్కరు తాగాలని వారు సూచించారు. ఉదయం 11 గంటలకు లోపే పనిచేయాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బందులు పాల్గొన్నారు

నూతన గృహప్రవేశనికి పలువురు హాజరు



నవతెలంగాణ - చిన్నంబావి

మండల పరిధిలోని పెద్దమారూరు గ్రామంలో నూతన గృహప్రవేశం పుట్టుచీర, కార్యక్రమంలో పాల్గొన్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,అంజనేయులు బీజేపీ మండల అధ్యక్షులు జగ్గారి శ్రీధర్, రెడ్డి లావణ్యల ఆహ్వానం మేరకు పెద్ద మార్ గ్రామంలో జగ్గారి శ్రీధర్ రెడ్డి కుమార్తె వైష్ణవ రెడ్డి,పుట్టుచీర నూతన గృహ ప్రవేశం కార్యక్రమంలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు ఎస్ శ్రీనివాసులు,శంకర్ దేవా, సాయిబాబు ఆటో, నగేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళి పై అవగాహన



నవతెలంగాణ - వీపనగండ్ల

మండల పరిధిలోని కల్వరాళ్ల గ్రామంలో గ్రామపంచాయతీ కార్యాలయం దగ్గర ఎన్నికల సందర్భంగా జరిగే ఎన్నికల ప్రవర్తన ,నియమావళి, ఉల్లంఘన పై అవగాహన కల్పించారు. విజిల్ కు రిపోర్ట్ చేసే విధానంపై గ్రామపంచాయతీ కార్యదర్శి కురుమయ్య గ్రామస్తులకు అవగాహన కల్పించారు.

వేసవి అలవెన్సూ కూలి డబ్బులు అందేనా?

- వామపక్షాల ఆధ్వర్యంలో ఉపాధి పథకాన్ని వచ్చిన వైనం
- మార్చి నెల ముగిసిన అలవెన్సూ లేవు
- వీపనగండ్ల మండలంలో 5547 జాబ్ కార్డులు
- పట్టించుకోని పాలకులు



నవతెలంగాణ - వీపనగండ్ల

ఒక యూపీ ఏ హయాంలో వామపక్షాల మద్దతుతో పేద కూలీలకు సొంత ఊరిలోనే పని కల్పిస్తూ వలసలను నివారించే లక్ష్యంగా అప్పటి కేంద్ర ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని తీసుకురావడం జరిగింది. వామపక్షాల ఆధ్వర్యంలో తీసుకువచ్చిన ఉపాధి పథకాన్ని కేంద్ర ప్రభుత్వం పనులను కుదించి, కూలీల వేతనాలకు, ఉపాధి సిబ్బందికి వేతనాలు సరిగా చెల్లించకపోవడం నిధులు కోత విధించడం జరుగుతుంది ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందని వామపక్ష పార్టీల నాయకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఉపాధి హామీ పథకంలో పంట పొలాలు చదును చేయడం చెరువుల కుంటలు భీమా జూరాల పాటు కాలువలు కూడిక తీయడం వ్యవసాయ పొలాలకు దారులు చేయడం హరితహారం లో మొక్కలు నాటడం కంచలే ఏర్పాటు చేయడం తదితర పనులు చేపడుతున్నారు వ్యవసాయ పనులు పూర్తయ్యాక వేసవి కాలంలో ఉపాధి పనులు జరగా సాగుతుంటాయి ప్రస్తుతం వేసవికాలం కావడం వ్యవసాయ పనులు పూర్తి కావడంతో వీపనగండ్ల మండలంలోని 14 గ్రామపంచాయతీలో మొత్తం 5547 జాబ్ కార్డులు ఉన్నాయి. మూడు, 4000 వేల వరకు కూలీలు పని చేయడం పనిచేయడం జరుగుతుందని అధికారులు చెబుతున్నారు. ప్రతి సంవత్సరం ఫిబ్రవరి నుంచి జూన్ వరకు ఉపాధి పనులు ముమ్మరంగా కొనసాగుతాయి ఎండల తీవ్రత బట్టి వేసవి అదనపు కూలి అమలు చేసేవారు ఫిబ్రవరిలో 20 శాతం మార్చి ఏప్రిల్ 25శాతం మే నెల 30శాతం అమలు చేసేవారు అదేవిధంగా అదేవిధంగా దివ్యాంగులకు చేసిన పని కూలి అలవెన్స్ కూలి చెల్లించేవారు. మార్చి నెల ముగిసిన అలవెన్సూ కూలి వేతనం ఇంతవరకు ఎత్తడం లేదు పథకం ప్రారంభమైనప్పటి నుంచి జిఎస్ సంబంధించి టి సి ఎస్ సాఫ్ట్వేర్ లో కార్య కలపాలు కొనసాగుతున్నాయి కొత్తగా తీసుకొచ్చిన ఎన్ఐసి స్టాప్ పేరులో వేసవికి అలవెన్స్ వేతనం రావడం లేదని ఉపాధి అధికారులు చెబుతున్నారు దీంతో ఈ సంవత్సరమైనా అలవెన్స్ స్యూల్ డబ్బులు అందుతుందా లేదా అని అనుమానాలు కూలీలు వ్యక్తం చేస్తున్నారు పని ప్రదేశాల్లో వసతులు లేక కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు పనిచేసి ఆరువారాలు గడిచిన నేటికీ కూలీలకు డబ్బులు రాలేద ని పండగపూటైనా డబ్బులు అందుతాయా లేదా అని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రోజు కూలి 170 నుంచి 200 వరకు ఇస్తున్నారు పని ప్రదేశంలో నీడ కోసం టెంట్లు తాగునీరు ఓఆర్ఎస్ ప్యాకెట్లు లీలకు గాయాలయితే ప్రథమ చికిత్స కిట్లు అందుబాటులో ఉండాలి ఈ సౌకర్యాల గురించి సమావేశాల్లో చెప్పడం తప్ప ఆచరణలో అమలు కావడం లేదు మండుటెండలోనే కూలీలు పనులు చేస్తూ తీవ్ర అస్వస్థకు గురవుతున్నారు పని ప్రదేశంలో తాగునీటి వసతి కల్పించని పక్షంలో కూలీలకు అదనంగా ఐదు రూపాయలు చెల్లించాల్సి ఉంటుంది కానీ కూలీల డబ్బులు రావడం లేదని చెబుతున్నారు. కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం వివిధ రూపాలలో ఆందోళన పోరాటాలు నిర్వహించడం జరుగుతుంది.

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం లో పనిచేసే కూలీలకు వేసవి కాలంలో ప్రత్యేకంగా అలవెన్స్ కూలి డబ్బులు చెల్లించే విషయంలో ఎలాంటి స్పష్టత లేకపోవడంతో కూలీలు ఆందోళన చెందుతున్నారు గత మూడు సంవత్సరాల నుంచి అలవెన్స్ కూలి డబ్బులు కూలీలకు చెల్లించకపోవడం మీ ప్రభుత్వమైన స్పష్టత ఇస్తుందా లేదా అనే సందిగ్ధం నెలకొంది. దీనికి తోడు ఉపాధి హామీ పనుల వద్ద సౌకర్యాలు కల్పించకపోవడంతో కూలీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.



6న 5కే రన్ నిర్వహించాలి



నవతెలంగాణ - వనపర్తి

స్వీప్ యాక్టివిటిలో భాగంగా ఏప్రిల్ 6 న నిర్వహించే 5కె రన్ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు లైన్ డిపార్ట్మెంట్ అధికారులు ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్ ఆదేశించారు. గురువారం అదనపు కలెక్టర్ తన ఛాంబర్ లో స్వీప్ నోడల్ అధికారి, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, యువజన సర్వీసులు, విద్యా శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరు జాబితాలో పేరు నమోదు చేసుకోవడం, బాధ్యతా యుతంగా ఓటు వేయడం పై ఓటర్లకు అవగాహన కల్పించాలనే ఉద్దేశ్యంతో ఎన్నికల కమిషన్ స్వీప్ యాక్టివిటీ కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందన్నారు.

ముఖ్యంగా ఎక్కడైతే ఓటింగ్ శాతం తక్కువగా ఉంటుందో అక్కడ అవగాహన కార్యక్రమం ఎక్కువగా నిర్వహించాల్సి ఉంటుందన్నారు. ఇందులో భాగంగా ఏప్రిల్ 6న ఉదయం 6.30 నుండి స్థానిక పాలిటెక్నిక్ కళాశాల మైదానం నుండి బస్ డిపో గుండా బాలుర పాఠశాల, గోపాల్ పెట్ రోడ్డు వరకు దాదాపు 800 మంది ఓటర్లలో 5 కే రన్ నిర్వహించడం జరుగుతుందన్నారు. దీనికోసం అవసరమైన మౌలిక సదుపాయాలు తాగు నీరు, ఓ ఆర్.ఎస్ ప్యాకెట్ లు అల్పాహారం వంటివి ఏర్పాటు చేయాలని ఆదేశించారు. నాణ్యమైన సౌండ్ సిస్టమ్, అంబులెన్స్, పోలీస్ బందోబస్తు, అవసరమైన మేరకు పిఈడి.లు ఏర్పాటు చేయాలని సంబంధిత శాఖల అధికారులను సూచించారు. జిల్లా కలెక్టర్, జిల్లా ఎస్పీ ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడి 5కే రన్ ను ప్రారంభిస్తారని తెలియజేశారు. స్వీప్ నోడల్ అధికారి రామ మహేశ్వర రావు, జిల్లా సంక్షేమ శాఖల అధికారులు, డి.ఆర్.డి.ఒ, మున్సిపల్ కమిషనర్ పాల్గొన్నారు.

ఓటు వజ్రాయుదాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్



నవతెలంగాణ - వనపర్తి

ప్రజాస్వామ్యయుత ప్రభుత్వం రావాలంటే ఓటు అనే వజ్రాయుధాన్ని ప్రతి ఓటరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా మహిళా సాధికారత మిషన్ కోఆర్డినేటర్ ఎస్. భాస్కర్ సూచించారు. జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశాల మేరకు గురువారం అంకూరు గ్రామంలోని ఉపాధి హామీ కూలీల దగ్గర స్వీప్ కార్యక్రమం నిర్వహించి ఓటు ప్రాధాన్యతను వివరించారు. ఎలక్షన్ నోడల్ ఆఫీసర్ ఆధ్వర్యంలో మహిళా శిశు సంక్షేమ శాఖలోని మహిళా సాధికారిక కేంద్రం వారు లోక్ సభ సాధారణ ఎన్నికల్లో భాగంగా అంకుర్ గ్రామంలోని ఉపాధి హామీ పథకం లో పనిచేస్తున్న వారికి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా మిషన్ కోఆర్డినేటర్ భాస్కర్ మాట్లాడుతూ ఓటు హక్కు లేని వారు నమోదు చేసుకోవాలని, మీ పిల్లలు 18 సంవత్సరాలు నిండిన వారికి ఓటు హక్కు నమోదు చేయించి ఓటు వేసే విధంగా చూడాలన్నారు. ప్రజాస్వామ్యతమైన ప్రభుత్వం రావాలి అంటే ఓటు అనేది వజ్రాయుధమన్నారు. దానిని ప్రతి ఒక్కరు ఉపయోగించుకోవాలని సూచించారు. మన ఇంటిలో ఉన్న వృద్ధులు, దివ్యాంగులు ,18 సంవత్సరాలు నిండిన వారు అందరూ కూడా ఓటు హక్కును ఉపయోగించు కోవాలని చెప్పారు. ఓటు వేసేటప్పుడు జాతి, మతం, కులం, వర్గం, భాష లాంటి వాటికి ప్రభావితం కాకుండా నిజాయితీతో మంచి వ్యక్తులకు ఓటు వేసి ఎన్నుకోవాలని, దాని వల్ల దేశాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఓటు హక్కు సంబంధించినటువంటి దానిపైన ఎలాంటి సందేహాలు ఉన్నా టోల్ ఫ్రీ నెంబర్ 1950 కు ఫోన్ చేయవచ్చని చెప్పారు. అనంతరం ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సాధికారిక కేంద్రం నుండి డిస్ట్రిక్ట్ మిషన్ కోఆర్డినేటర్ ఎస్ భాస్కర్, జెండర్ స్పెషలిస్టులు, శ్రీవాణి, సలోమి, ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి హామీ కార్మికులు పాల్గొన్నారు.

వీగిపోయిన అవిశ్వాస తీర్మానం



నవ తెలంగాణ - ఆత్మకూరు

అమరచింత మున్సిపాలిటీలో గురువారం జరిగిన అవిశ్వాస తీర్మానం కోరం లేకపోవడంతో వీగిపోయింది. అమరచింత మున్సిపాలిటీలో మొత్తం పదిమంది కౌన్సిలర్లు గాను అందులో ఆరుగురు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టాలని వనపర్తి జిల్లా కలెక్టర్ కు 16 మార్చి 2024 న కోరడం జరిగింది. అందుకుగాను జిల్లా కలెక్టర్ 4 ఏప్రిల్ 2024న అవిశ్వాసం తీర్మానం కోసం . జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం గురువారం ఉదయం 11 గంటలకు వనపర్తి రెవెన్యూ డివిజన్ అధికారి పద్మావతి చేరుకొని మున్సిపల్ కార్యాలయం నందు అవిశ్వాస తీర్మానం ప్రవేశపెట్టారు.ఓటింగ్ కోసం ఆరుగురు లో నలుగురు కౌన్సిల్ మాత్రమే హాజరయ్యారు. ఆరుగురు గైరాజరైనారు. హాజరైన వారిలో విజయరాములు సీపీఐ మూడో వార్డు ,లావణ్య బీజేపీ రెండో వార్డు, సింధు బీఆర్ఎస్ ఆరో వార్డు, రాజశేఖర్ 9వ వార్డు బీఆర్ఎస్ మొదలగువారు హాజరైయ్యారు. ఇందులో ఆరుగురు గైరాజరైనారు. దీనితో ఎన్నికల ప్రెసిడెంట్ అధికారిగా ఉన్న ఆర్డీవో ప్రస్తుతమున్న చైర్మన్ వైస్ చైర్మన్ కొనసాగుతారని ప్రకటించారు. ఈ సందర్భంగా ఆర్డీవో మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. జిల్లా కలెక్టర్ ఆదేశానుసారం ప్రొసీడింగ్ అధికారిగా నియమించారని, చైర్మన్ ,వైస్ చైర్మన్ తో సహా పదిమంది కౌన్సిలర్లకు సమావేశనికి ఏడుగురు కౌన్సిలర్లు తప్పకుండా హాజరు కావాలి ,కానీ నలుగురు మాత్రమే వచ్చారు ,పూర్తి కోరం లేకపోవడం వలన ఇట్టి అవిశ్వాస తీర్మానాన్ని కోరం లేకపోవడం వల్ల ఇట్టి సమావేశం నిర్వహించలేకపోతున్నామని కావున ,ఇదివరకు అవిశ్వాస తీర్మాన అభ్యర్థనను రద్దు చేయడమైనది అని ఆమె పేర్కొన్నారు. దీనీతో ఇదివరకు గల చైర్మన్, వైస్ చైర్మన్లు కొనసాగుతున్న కొనసాగుతారని ప్రకటించారు.,రాష్ట్ర కమిటీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాంలి సిపిఎం కౌన్సిలర్లులిసిపిఎం రాష్ట్ర కమిటీ నిర్ణయానికి కట్టుబడి రాజకీయ విధానాన్ని అమలు చేసినట్లు కౌన్సిలర్లు సిపిఐ ఎం కౌన్సిలర్లు జి.ఎస్.గోపి ,జి. మాధవి , పేర్కొన్నారు.నైతికంగా మాదే విజయంలిఅవిశ్వాస తీర్మానంలో పాల్గొన్న కౌన్సిలర్లు విజయరాములు మాట్లాడుతూ పార్టీలు వేరైనా ప్రజాధనాన్ని అవినీతిని ప్రశ్నించడంలో అవిశ్వాస తీర్మానం లో పాల్గొన్న మాదే విజయంగా ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ చెప్పిన సూక్తిని ప్రస్తావించారు. "అవినీతి రాజ్యమేలుతే ,జైలు నోరు తెరుస్తాయని "సూక్తిని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించి నైతిక విజయం మాదే అని పేర్కొన్నారు.

బెల్లం అమ్ముటకు అనుమతి ఇవ్వాలని ధర్నా

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూర్ వ్యాపార వర్తక సంఘం ఆధ్వర్యంలో ఎక్సైజ్ కార్యాలయం ముందు గురువారం వ్యాపారస్తుల ధర్నా నిర్వహించడం జరిగింది.ఆత్మకూరులో వ్యాపారస్తుల పరిస్థితి ముందు నొయ్యి... వెనకాల గొయ్యి అనే చందంగా మారింది.హిందువుల అతి పెద్ద పండుగ అయిన ఉగాది మరియు ముస్లింల అతి పెద్ద పండుగ అయినా రంజాన్ సందర్భంగా బెల్లంతోనే నైవేద్యాలు, భక్షాలు, సేమియాలు, ఎన్నో రకాల తీపి వంటకాలను చేసి నైవేద్యాలు సమర్పించడం మన సాంప్రదాయం. ఆత్మకూరులోని కిరాణా దుకాణాల్లో బెల్లం దొరకక మహబూబ్ నగర్, హైదరాబాదుకు వెళ్లి మీ మార్ట్, ఇతర షాపుల నుంచి బెల్లం కొనుగోలు చేస్తున్నారు. ఒక్క ఆత్మకూరులో తప్ప అన్ని ప్రాంతాల్లో బెల్లమును భాజాప్తగా అమ్ముతున్నారు. ఆత్మకూరులోని వ్యాపారస్తులకు కలుగుతున్న నష్టాలు మరియు వినియోగదారులకు ఎదురవుతున్న ఇబ్బందులను మక్తల్ ఎమ్మెల్యే గారు శ్రీ వాకిటి శ్రీహరి గారికి కలిసి విన్నవించడంతో సంబంధిత ఎక్సైజ్ శాఖ అధికారులతో మాట్లాడి పండుగల సందర్భంగా బెల్లం అమ్మకాలకు అనుమతి ఇవ్వాలని ఎమ్మెల్యే గారు అధికారులకు ఆదేశించారు.గురువారం రోజు ఉదయం వర్తక సంఘం ఆధ్వర్యంలో బెల్లం తీసుకువచ్చి వినియోగదారుల సౌకర్యార్థం అన్ని దుకాణాలకు సరఫరా చేయడం జరిగింది.స్థానిక ఎక్సైజ్ శాఖ అధికారులు ఎమ్మెల్యే గారి ఆదేశాలను బేకతారు చేయడంతో పాటు వ్యాపారస్తులను వినియోగదారులను ఇబ్బందులకు గురిచేసి చేసేందుకు పూనుకుంటున్నారు. ఎవరు చెప్పినా బెల్లం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. అని వారు పేర్కొన్నారు.వ్యాపారస్తులకు అడు గడుగున ఇబ్బందులను గురి చేయడం సరికాదని ఈ విషయమై గురు వారం స్థానిక ఎక్సైజ్ శాఖ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. వర్తక సంఘం నాయకులు యాదగిరి, రమేష్, షాకీర్, చిల్లర వ్యాపారస్తులు, తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య రాకుండా చూడాలి

- అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్



నవతెలంగాణ వనపర్తి : వేసవిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంచిత్ గంగ్వార్ ఆదేశించారు. గురువారం పానగల్ మండలంలోని పలు గ్రామ పంచాయతీలలో అదనపు కలెక్టర్ పర్యటించారు. కేతేపల్లి గ్రామంలోని ఉన్నత పాఠశాల పోలింగ్ కేంద్రాన్ని సందర్శించారు. పోలింగ్ కేంద్రంలో అన్ని మౌలిక సౌకర్యాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పానగల్ మండల పరిధిలోని దావధా?న్ పల్లి పరిధిలో ఆర్ డబ్ల్యూ ఎస్ ట్యాంక్ సైట్ ను సందర్శించి, ఇంట్రా పైప్ లైన్ పనులు పూర్తి చేయాలని ఏఈను ఆదేశించారు. అదేవిధంగా వేసవిలో గ్రామాల్లో ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. అదనపు కలెక్టర్ వెంట ఆర్ డబ్ల్యూ ఎస్ ఏఈ, ఏపిఓ, పంచాయతీ కార్యదర్శిలు తదితరులు ఉన్నారు.

వివాహ వేడుకలలో మాజీ ఎమ్మెల్యే ఆల హాజరు

నవతెలంగాణ - మదనాపురం



మదనాపురం,కొత్తకోట మండ లంలోని ఆయా గ్రామాలల్లో గురువారం జరిగిన వివాహ వేడుకలకు దేవరకద్ర నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్ రెడ్డి హాజరయ్యారు.ఈ సందర్భంగా నూతన వదువులను, వరులను ఆశీర్వదించారు.కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు,యువకులు, తదిత రులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
3
నాగర్‌కర్నూల్
శుక్రవారం | ఏప్రిల్ 05, 2024 | www.navatelangana.com

పన్ను చెల్లించి 5శాతం రాయితీని పొందండి

• మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ పట్టణ ప్రజలు (2024-25 సంవత్సరానికి ముందస్తుగా ఇంటి పన్ను, నీటి పన్ను చెల్లించడం) సకాలంలో ఇంటి పన్నులు, నీటి పన్నులు చెల్లించి, పట్టణాభివృద్ధికి సహకరించాలని మున్సిపల్ కమిషనర్ నరేష్ బాబు గురువారం పత్రిక ప్రకటనలో పేర్కొన్నారు. తెలంగాణ పురపాలక చట్టం 2019-సెక్షన్ 100(1) ప్రకారం 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటి పన్నులను నాగర్‌కర్నూల్ మున్సిపల్ ఏరియా ప్రజలు ఎవరైనా ఏప్రిల్ 30, 2024 లోపు ముందస్తుగా చెల్లింపు చేయువారికి పన్నులో 5శాతం రాయితీతో చెల్లింపు చేయు అవకాశం కల్పిస్తామన్నారు. ఈ మంచి అవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ కోరారు.

స్వయం ఉపాధి శిక్షణ ప్రారంభం



నవతెలంగాణ-బల్మూరు

మండలంలోని కొండనాగులలో మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి శిక్షణ కేంద్రం ద్వారా ఉచిత హ్యాండ్ ఎంబ్రాయిడరీ ట్రైనింగ్ సెంటర్‌ను మాతృభూమి సంస్థ రాష్ట్ర అధ్యక్షులు ప్యారసాని రమాకాంత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో స్త్రీ పాత్ర చాలా గొప్పదని నేడు ఉన్న పరిస్థితుల్లో మహిళలు కూడా అన్ని రంగాల్లో ముందుకు పోతున్నారని, అలాగే పురుషులతో సమానంగా ఆర్థిక స్వావలంబన సాధించి ఆర్థికంగా స్థిరపడాలన్నారు. దీనికోసం మాతృభూమి స్వచ్ఛంద సంస్థ ద్వారా 90 రోజుల హ్యాండ్ ఎంబ్రాయిడరీ శిక్షణ ప్రారంభిస్తున్నామన్నారు. ఉచితంగా శిక్షణను అందించే ఈ ట్రైనింగ్ సెంటర్‌ను స్థానిక మహిళలు ఉపయోగించుకోవాలని కోరారు. స్థానిక మహిళా సంఘం సభ్యురాలు లక్ష్మీ మాట్లాడుతూ నేడున్న సమాజంలో డిజైనింగ్ వర్క్‌కు చాలా ప్రాధాన్యత ఉందని, ఈ శిక్షణ చక్కగా ఉపయోగించుకొని అభివృద్ధి చెందాలన్నారు. అనంతరం హ్యాండ్ ఎంబ్రాయిడరీ ట్రైనింగ్ కిట్స్ వచ్చిన 60 మంది మహిళలకు అందజేశారు. కార్యక్రమంలో మగ్గం వర్క్ ట్రైనర్ పార్వతమ్మ, ప్రోగ్రామ్ ఇన్చార్జ్ పిల్లి చెన్నకేశవులు, మహిళా సంఘం నాయకురాలు పద్మ, గ్రామస్తులు వినాయక పాల్గొన్నారు.

కొనసాగుతున్న దేవాలయ పునర్నిర్మాణ పూజలు

నవతెలంగాణ-తెలకపల్లి



మండల పరిధిలోని పెద్దపల్లిలో కొలిచిన వారికి కొంగుబంగారంగా విలసిల్లుతున్న బుగ్గ వెంకటేశ్వర స్వామి పురాతన దేవాలయ పునర్నిర్మాణంలో భాగంగా గురువారం వేద పండితుల ఆధ్వర్యంలో ఆలయంలో హోమం, గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీ బుగ్గ వెంకటేశ్వర స్వామిని బాల ఆలయంలో ప్రతిష్టించారు.కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ దర్శి రాజయ్య, కార్యదర్శి కందూరు లక్ష్మణస్వామి, కమిటీ సభ్యులు, భక్తులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం



నవతెలంగాణ - ఊరుకొండ

ఆపదలో ఉన్న వారికి బడుగు బలహీన వర్గాల కాంగ్రెస్ పార్టీ అండగా నిలబడుతుందని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. గురువారం మండలంలోని జకినాలపల్లి గ్రామానికి చెందిన పోలె రాములు(55) అనారోగ్యంతో మృతి చెందారు. స్థానిక కాంగ్రెస్ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మాధారం మాజీ సర్పంచ్, కాంగ్రెస్ మండల పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, జకినాలపల్లి మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డిలు మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నాయకుల ద్వారా రూ.5వేల చొప్పున రూ.10వేలు, కృష్ణా రెడ్డి రూ.2వేలు మొత్తం రూ.12వేలు అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ తలసాని అనిల్ రెడ్డి, నాయకులు చంద్రయ్య, కృష్ణారెడ్డి, కుమార్, బాల్ నాగయ్య, ఇదమయ్య, కృష్ణ, హుస్సేన్, సాయికుమార్, జంగయ్య పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ - ఊరుకొండ

మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార కేంద్రం దగ్గర యాసంగి వరి కొనుగోలు కేంద్రాన్ని మండల రైతన్నలు ప్రారంభించారు. గురువారం మండల కేంద్రంలోని స్టేజ్ సమీపంలో గల వ్యవసాయ సహకార కేంద్రం వద్ద ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించడానికి సంబంధిత శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు ఎవరు రాకపోవడం విడ్డూరంగా ఉందని మండల రైతులు, ప్రజాసంఘాల నాయకులు ఆరోపించారు. మండలంలోని వివిధ గ్రామాల రైతన్నలు తూతూ మంత్రంగా వరి కొనుగోలు కేంద్రం ప్రారంభించడం గమనార్హం. కార్యక్రమంలో ముచర్లపల్లి, ఊరుకొండ గ్రామ రైతులు, పాక్స్ సిబ్బంది, సెంటర్ ఇన్చార్జి అభిషేక్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌కే మాలల మద్దతు : గోరేటి సూరి

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

మాలల మద్దతు బీఆర్ఎస్ నాగర్‌కర్నూల్ పార్లమెంటు అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌కు ఉంటుందని బీఆర్ఎస్ జిల్లా యువ నాయకుడు గోరేటి సూరి పేర్కొన్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డా.ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ అందరివాడని, మాల మాదిగలతో పాటు అగ్రవర్ణాల పేదలకు కూడా విద్యను అందించిన మహానుభావుడనీ కొనియాడారు. బీఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ గెలిస్తే కేంద్రం నుంచి అధిక నిధులు తీసుకొచ్చేందుకు, బహుజనుల గొంతై పార్లమెంట్‌లో మన వాణి వినిపించే అవకాశం ఉంటుందన్నారు. బీద విద్యార్థులు ఉన్నతస్థాయి చదువు చదివేందుకు అవకాశాలు కల్పిస్తాడన్నారు. కాంగ్రెస్ అభ్యర్థి మల్లు రవి రెండుసార్లు నాగర్‌కర్నూల్ ఎంపీగా గెలిచి ఈ ప్రాంత అభివృద్ధి గురించి ఏనాడు మాట్లాడని వ్యక్తి అని విమర్శించారు. కుల ఫీలింగ్‌లో మాలలు మల్లు రవికి ఓటు వేయొద్దని, అభివృద్ధి చేసే బహుజన మేధావి డాక్టర్ ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్‌కు మాలలు ఓట్లు వేసి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు. లేనిపక్షంలో నాగర్‌కర్నూల్ అభివృద్ధి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా ఉంటుందని, అభివృద్ధి చెందదన్నారు. ఈనెల 7న తేజ కన్వెన్షన్ ఫంక్షన్ హాల్‌లో జిల్లాస్థాయి బీఆర్ఎస్ ముఖ్య కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశానికి ఎంపీ అభ్యర్థి ఆర్ఎస్.ప్రవీణ్ కుమార్ పాల్గొంటారని, జిల్లాలోని బీఆర్ఎస్ శ్రేణులు అధిక సంఖ్యలో పాల్గొనాలన్నారు. ఈ కార్యక్రమంలో మిద్దె బాలస్వామి, ఆలూరి శ్రీశైలం, మిద్దె మన్యం, గద్ద మధు, ఆలూరి శ్రీను పాల్గొన్నారు.



మానసిక వికలాంగులకు స్లాట్ బుకింగ్ ఇవ్వాలి : కోట్ల గౌతమ్

నవతెలంగాణ-కందనూలు



జిల్లాలో ఏప్రిల్ నెలలో నిర్వహిస్తున్న సదరం సర్టిఫికెట్ స్లాట్ బుకింగ్‌లో మానసిక వికలాంగులకు అవకాశం ఇవ్వకపోవడం దారుణమని ఎన్‌పీఆర్‌డీ నాగర్‌కర్నూల్ జిల్లా వికలాంగుల సంఘం జిల్లా అధ్యక్షులు కోట్ల గౌతమ్ గురువారం ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో సదరం సర్టిఫికెట్ అవసరం ఉన్న మానసిక వికలాంగుల పరిస్థితి ఏంటని ఆయన అధికారులను ప్రశ్నించారు. ఇప్పటికైనా అధికారులు మానసిక వికలాంగులకు స్లాట్ బుకింగ్‌కు అవకాశం కల్పించాలని కోరారు. ఉమ్మడి జిల్లాలోని మిగతా జిల్లాల్లో నెలకు రెండుసార్లు సదరం సర్టిఫికెట్ అవకాశం ఇస్తుంటే ఈ జిల్లాలో మాత్రం నెలకు ఒకేసారి ఇస్తున్నారన్నారు. ఒక్కో విభాగంలో కేవలం 20 మాత్రమే స్లాట్ రిజిస్ట్రేషన్ ఇవ్వడంతో చాలామంది వికలాంగులకు స్లాట్ బుకింగ్ జరగడం లేదని అన్నారు. శాశ్వత పక్షవాతానికి గురైన వ్యక్తులకు కూడా జిల్లాల సర్టిఫికెట్ ఇవ్వడం లేదని అందువల్ల చాలామంది వికలాంగులు నష్టపోతున్నారని అన్నారు. జిల్లాలో నెలకు రెండుసార్లు స్లాట్ బుకింగ్ అవకాశం ఇవ్వాలని, సదరం స్లాట్ సంఖ్య పెంచాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. పేరాలసిస్ వచ్చిన వ్యక్తులకు కూడా సర్టిఫికెట్ తీసుకోవడానికి అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. లేని పక్షంలో అరుపులైన వికలాంగులను కలుపుకొని జిల్లాలో పెద్ద ఉద్యమం నిర్వహిస్తామని హెచ్చరించారు.

గుడి పేరుతో ప్రభుత్వ స్థలం కబ్జా..?

• పట్టించుకోని రెవెన్యూ, మున్సిపల్ అధికారులు

నవతెలంగాణ-అచ్చంపేట

పట్టణం రోజు రోజుకు విస్తరిస్తుంది.. నివాస గృహాలు పెరుగుతున్నాయి. ఖాళీ స్థలాలకు తీవ్రమైన డిమాండ్ ఉంది. పట్టణ శివారులో అయితే గజం స్థలం విలువ రూ.6వేల నుంచి రూ.10వేలు వరకు ఉంది. పట్టణంలో నివాస ఇండ్ల మధ్యలో అయితే గజం స్థలం విలువ పదివేల వరకు ఉంటుంది. అలాంటిది పట్టణంలోని పాత బజార్ గాంధీ విగ్రహం ఎదురుగా దాదాపుగా కోటి రూపాయలు విలువ చేసే 160 గజాల ప్రభుత్వ స్థలం గుడి పేరుతో కబ్జా చేసి నాలుగు వ్యాపార దుకాణాలు నిర్మించా రు. ప్రభుత్వ స్థలం దేవాలయం పేరుతో కబ్జా చేస్తే రెవెన్యూ అధికారులు, మున్సి పల్ అధికారులు ఏం చేస్తున్నారని పట్టణ ప్రజలు, ప్రజా సంఘాల నాయకులు ప్రశ్నిస్తున్నారు. ఇదే స్థలంలో మున్సిపాలిటీ స్వాధీనం చేసుకొని షాపింగ్ కాంప్లెక్స్ నిర్వహిస్తే మున్సిపాలిటీకి ఆదాయం పెరుగుతుంది. కానీ అధికారులు ఈ దిశగా ఆలోచన చేయడం లేదని తెలుస్తుంది. బీఆర్ఎస్ ప్రభుత్వంలో కొందరు రాజకీ య నాయకుల అండదండలతో కోట్లు విలువ చేసే స్థలాన్ని దేవాలయానికి దార దత్తం చేయడానికి కుట్రలు చేశారు. ప్రస్తుతం ఆ స్థలంలో ఎలాంటి అనుమతులు



లేకుండా కమర్షియల్ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం పనులు చేస్తున్నారు. ఈ స్థలం ప్రభుత్వానిదంటూ కొందరు పెద్ద మనుషులు చెబుతున్నారు. పాత భవనం ఉన్నప్పుడు ఇందులో బాలవికాస కేంద్రం, అంగన్వాడీ కేంద్రం, కొద్ది రోజులు రేషన్ డీలర్ షాప్ కూడా నిర్వహించినట్లు తెలుస్తుంది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆస్తిని మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకుంటే బాగుంటుందని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్‌ను నవ తెలంగాణ వివరణ కోరగా.. ఈ విషయం తనకు తెలియదని, వివరాలు తెలుసుకొని చెపుతాను అంటూ సమాధానం ఇచ్చారు.

మున్సిపాలిటీ అధికారులు స్వాధీనం చేసుకోవాలి..



పాత బజార్‌లో గాంధీ విగ్రహం ఎదురుగా ఉన్న స్థలంలో కొందరు అనుమతులు లేకున్నా అక్రమ నిర్మాణాలు చేస్తున్నారు. మున్సిపాలిటీ అధికారులు స్పందించి స్థలాన్ని స్వాధీనం చేసుకోవాలి కోట్లు విలువ చేసే ప్రభుత్వ స్థలం కబ్జాకు గురి అవుతుంటే అధికారులు ఏం చేస్తున్నారు? ఉన్నత అధికారులు స్పందించాలి.

-మల్లేష్, సీపీఐ(ఎం) మండల కార్యదర్శి

ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకం

• జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్

నవతెలంగాణ- కందనూలు



ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ ఉదయ్ కుమార్ అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రెండో రోజు ప్రిసైడింగ్, అసిస్టెంట్ ప్రిసైడింగ్ అధికారులకు పోలింగ్ విధులు బాధ్యతలపై ఏర్పాటు చేసిన శిక్షణ తరగతులను జిల్లా ఎన్నికల అధికారి అధ్యక్షతన నిర్వహించారు. 18వ లోక్‌సభ ఎన్నికలను సమర్థవంతంగా నిర్వహించేందుకు ఎన్నికలు నిర్వహణలో అవలంబించాల్సిన విధివిధానాలు, పోస్టల్ బ్యాలెట్ వినియోగం తదితర అంశాలపై దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలింగ్ అధికారులకు ముఖ్యంగా ఈవీఎం యంత్రాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని, మాక్ పోల్ నిర్వహణ, ఈవీఎం యంత్రాల పని తీరు, బాలెట్ యూనిట్, కంట్రోల్ యూనిట్, వీవీ ప్యాట్ల కనెక్షన్లు, వాటి పని తీరు, మరమ్మత్తు జరిగితే తీసుకోవాల్సిన చర్యలు తదితర అంశాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. జిల్లాలో పార్లమెంట్ ఎన్నికలను పకడ్బందీగా పారదర్శకంగా నిర్వహించేందుకు అధికారులు ఎన్నికల కమిషన్ మార్గ దర్శకాలపై సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలన్నారు. తొలి విడత శిక్షణ ఇప్పటికే జరిగిందని, ఎన్నిక నిర్వహణ విధానంలో భాగంగా బ్యాలెట్, కంట్రోలింగ్ యూనిట్, వీవీ ప్యాట్‌ల అమరిక తదితర అంశాల గురించి అధికారులు సంపూర్ణ అవగాహన కలిగివుండాలని, పోలింగ్ అనంతరం సమర్పించే స్టాట్యూటరీ, నాన్ స్టాట్యూటరీ కవర్స్, పీఓ డైరీ, 17-ఏ 17-సీ ఫార్మ్‌లపై తలెత్తే సందేహాలను నివృత్తి చేశారు.

పోలింగ్ ప్రక్రియ నిర్వహణపై పీఓలు, ఏపీఓలు అవగాహన కొరకు హ్యాండ్ బుక్ (కరదీపిక) అందచేస్తున్నామని క్షుణ్ణంగా ప్రతి అంశాన్ని చదవాలన్నారు. బ్యాలెట్ గోప్యతను కాపాడే విధంగా ఓటింగ్ కంపార్ట్మెంట్లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. పోలింగ్ స్టేషన్ ప్రాంతం, ఓటర్ల వివరాలు తెలిపే నోటీసు బోర్డులు, ఫారం-7లో పోటీలో ఉన్న అభ్యర్థుల జాబితాని పోలింగ్ స్టేషన్ బయట ఏర్పాటు చేయాలన్నారు. ప్రిసైడింగ్ ఆఫీసర్ హ్యాండ్ బుక్‌లోని సూచనల ప్రకారం అన్ని పత్రాలను సీల్ చేయాలన్నారు.

అనంతరం ఎన్నికల సిబ్బంది గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎదుర్కొన్న సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, ఈసారి పార్లమెంట్ ఎన్నికలలో అలాంటి సమస్యలు రాకుండా చూడాలని అధికా రులను ఆదేశించారు. ఈ సమావేశంలో కలెక్టరేట్ ఏవో చంద్రశేఖర్, ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ నోడల్ ఆఫీసర్ గోపాల్ జిల్లా ఎన్నికల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వడదెబ్బకు గురికాకుండా జాగ్రత్తలను పాటించాలి

• జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డా.కె.సుధాకర్ లాల్

నవతెలంగాణ-కందనూలు



జిల్లాల్లో ఎండ తీవ్రత క్రమంగా పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బకు గురి కాకుండా ఉండేందుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా.కె. సుధాకర్ లాల్ కోరారు. తీవ్రమైన ఎండ, వేడి గాలులు వీచినప్పుడు ప్రజలు వడదెబ్బకు గురయ్యే అవకాశం ఉందని, అందుకు గాను ముందు జాగ్రత్తలు పాటిస్తూ తగిన చర్యలు తీసుకోవాలన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఎండలు ఎక్కువగా ఉన్నందున బయట కు వెళ్ళినప్పుడు తప్పని సరిగ్గా గొడుగును వాడాలని, ఏండకు బయటికి వెళ్ళిన సమయంలో తెల్లని లేదా ఇతర రంగుల కాటన్, నూలు వస్త్రాలు ధరించాల న్నారు. నెత్తిపై టోపి లేదా రుమాలును పెట్టుకోవాలని, ఎండలో తిరిగినప్పుడు నీరు, ద్రావణాలు తప్పని సరిగ్గా ఎక్కువగా తీసుకోవాలని, ఉప్పు కలిపిన మజ్జిగ, ఉప్పు కలిపిన గ్లూకోజ్ ద్రావణాన్ని, ఓరల్ రీ హైడ్రేషన్ ద్రావణాన్ని తప్పని సరిగ్గా తీసుకోవాలన్నారు. వీలైనంతవరకు ఎండలో తిరగకుండా ఉదయం 10 సాయంత్రం 4గంటల తర్వాత కాని పనులు చేసుకోవాలని, ఉపాధి హామీ కూలి పనులకు వెళ్ళేవారు వారి వెంట కావల్సినంత నీటిని, ఇతర ద్రావణాలను తీసుకువెళ్ళాలని, నీడకోసం టెంట్లను వేయించాలన్నారు. తప్పని పరిస్థితుల్లో ఎండలో తిరిగినప్పుడు తల నొప్పి, తల తిరగడం, తీవ్రమైన జ్వరం కలిగి ఉండడం, మత్తు నిద్ర, కలవరింతలు, ఫిట్స్, పాక్షిక లేదా పూర్తిగా ఆపస్మారక స్థితిలోకి వెళ్ళిన వ్యక్తులను వడదెబ్బకు గురైనట్లుగా గుర్తించాలన్నారు. ఈ సంవత్సరం ఏండలు, వడగాల్పు ల తీవ్రత అధకంగా ఉంటాయని వాతావరణ శాఖ ప్రకటించిందని, ప్రతి వ్యక్తి తగిన జాగ్రత్తలు తీసుకుని వడదెబ్బకు గురికాకుండా తమను తాము రక్షించుకో వడమే గాక ఇతరులకు కూడా పైన తెలిపిన విషయాలను తెలియజేసి, ప్రాణాపా య పరిస్థితులకు గురికాకుండా చూడవల్సిన బాధ్యత మన అందరిమీద ఉందన్నారు. ప్రజల అవగాహన కొరకు జిల్లాలోనీ అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలోని తహశీల్దార్, అన్ని మండల పరిషత్ ఆఫీసులలో, పోలీస్ స్టేషన్‌లో, గ్రామ పంచాయతిలల్లో ఓఆర్ఎస్ కార్నర్‌లను ఏర్పాటు చేస్తామన్నారు.

తూడుకుర్తిలో ఎక్సైజ్ పోలీసుల దాడులు

• రెండు కాటన్ల బీర్లు, ఒక కాటన్ లిక్కర్ స్వాధీనం

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

తెలంగాణ రాష్ట్రంలో పార్లమెంట్ ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున నాగర్ కర్నూల్ మండల పరిధిలోని గ్రామాల్లో బెల్టు షాపులపైన ఎక్సైజ్ పోలీసులు తనిఖీలు నిర్వహించారు. బుధవారం మండల పరిధిలోని తూడుకుర్తి గ్రామంలో రాత్రి బెల్ట్ దుకాణాల్లో తనిఖీలు నిర్వహించి మద్యం నిల్వలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఎక్సైజ్ సీఐ కళ్యాణ్ అన్నారు. ఈ సందర్భంగా ఎక్సైజ్ సీఐ కళ్యాణ్ మాట్లాడుతూ ప్రభుత్వ అనుమతులు లేకుండా బెల్ట్ షాపులలో అక్రమంగా మద్యం నిలువలను ఉంచి, అధిక ధరలకు మద్యం అమ్ముతున్నారని సమాచారం అందడంతో, అట్టి షాపులపైన తనిఖీలు నిర్వహించామన్నారు. ముఖ్యంగా పార్లమెంట్ ఎన్నికల కోడ్ సందర్భంగా బెల్ట్ షాపులలో మద్యం విక్రయించిన, నిల్వ ఉంచిన కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. దీనిలో భాగంగా తూడుకుర్తి గ్రామంలో చౌకుల భాస్కర్ బెల్ట్ షాప్ లో తనిఖీలు నిర్వహించగా రెండు కాటన్ల బీర్లు, ఒక కాటన్ లిక్కర్ స్వాధీనం చేసుకుని షాప్ యజమానిపై కేసు నమోదు చేశామని ఎక్సైజ్ సీఐ తెలిపారు. ఈ



కార్యక్రమంలో ఎక్సైజ్ ఎస్సై నవీన్ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ పాపారాయుడు, కానిస్టేబుల్, నగేష్, చంద్రకాంత్, తదితరులు పాల్గొన్నారు.

మూల్యాంకనానికి 140 మంది ఉపాధ్యాయులు గైర్హాజరు

• రేపట్లోగా హాజరు కాకుంటే షోకాస్ నోటీసులు జారీ చేస్తాం
• డీఈఓ గోవిందరాజులు

నవతెలంగాణ- కందనూలు

నాగర్‌కర్నూల్‌లోని లిటిల్ ఫ్లవర్ ఉన్నత పాఠశాలలో ఈ నెల 3 నుంచి ప్రారంభమైన పదోతరగతి జవాబు పత్రాల మూల్యాంకనానికి 140 మంది ఉపాధ్యాయులు గైర్హాజరయ్యారని, వారందరూ రేపటిలోగా మూల్యాంక విధులకు హాజరుకాకుంటే షోకాజ్ నోటీసులు జారీ చేస్తామని జిల్లా విద్యాధికారి గోవిందరాజులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. బుధ, గురువారాల్లో 609 మందికి గాను 140 మందికి పైగా ఉపాధ్యాయులు రిపోర్ట్ చేయక పోవటంతో రాష్ట్ర విద్యాశాఖ ఉన్నతాధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం వారందరూ మూల్యాంకన విధులకు హాజరుకాకుంటే జిల్లా కలెక్టర్ ఆదేశంతో వారందరికీ షోకాజ్ నోటీసులు జారీ చేశామని డీఈఓ తెలిపారు. ఇంతమంది విధులకు రాకపోవడంతో సకాలంలో మూల్యాంకనం పూర్తికావటం కష్టమయ్యే అవకాశముందని ఆయన అభిప్రాయపడ్డారు. పదో తరగతి మూల్యాంకనం చేయడం సబ్జెక్ట్ ఉపాధ్యాయుల ప్రథమ కర్తవ్యమని ఆయన సూచించారు. శుక్రవారం మూల్యాంకన కేంద్రాన్ని రాష్ట్ర పరిశీలకురాలు విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ వెంకట నరసమ్మ సందర్శించనున్నట్లు ఆయన తెలిపారు.

ఉపాధి కూలీల సమస్యలను పట్టించుకోవటంలో ప్రభుత్వం విఫలం



నవతెలంగాణ -వంగూరు

మండలంలోని సర్వారెడ్డిపల్లిలో గురువారం ఉపాధి కూలీ పని చేస్తున్న ప్రదేశాన్ని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఆయన కూలీలు మాట్లాడుతూ మేము ఆరు వారాలుగా పనులు చేసినప్పటికీ ఒక రూపాయి కూడా బిల్లులు ఇవ్వడం లేదన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బండపల్లి బాలస్వామి కూలీలు ఆరు వారాలుగా అమలు చేస్తున్న నేటికి కూడా ప్రభుత్వం విలీలు చెల్లించ కపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కూలీలకు పని ప్రదేశంలో ఇలాంటి వస్తువులు కల్పించకుండా ఎర్రటి ఎండలో పనులు చేయించడం సరైన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. ప్రభుత్వం ఇప్పటికైనా కూలీలకు రక్షణ కల్పించి పెరిగిన ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.600, 200 పని దినాలు కల్పించాలని, మంచి నీళ్ల పనిముట్లు రెండు మెడికల్ కిట్లు దూర ప్రాంతాలకు వెళ్ళినప్పుడు రవాణా సౌకర్యం కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం సర్వారెడ్డిపల్లి గ్రామ కమిటీ అధ్యక్షులు వి.వెంకటయ్య ప్రధాన కార్యదర్శి చౌడంపల్లి లింగమయ్య ఉపాధ్యక్షులు యాదమ్మ పద్మ, సైదమ్మ సాలమ్మ అంజయ్య, ఏ.కృష్ణయ్య, సైదులు, రాములు ఉన్నారు.

'పార్లమెంట్ ఎన్నికల్లో అభ్యర్థి డాక్టర్ మల్లురవిని గెలిపించుకుంటాం'

నవతెలంగాణ-పెద్దకొత్తపల్లి

రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవిని గెలిపించుకుంటామని కాంగ్రెస్ మండల నాయకులు అన్నారు. గురువారం మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేపు జరగబోయే పార్లమెంటు ఎన్నికల్లో మల్లురవిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని వారు ధీమా వ్యక్తం చేశారు. డాక్టర్ మల్లు రవిని అత్యధిక మెజార్టీతో గెలిపించి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కానుకగా ఇస్తామన్నారు.

మల్లురవిని కలిసిన వారి మండలం ముఖ్య నాయకుడు దండు నరసింహ, మేకల చంద్రయ్య, వెంకటస్వామి గౌడ్, రామ్‌లాల్, కవి గాయకుడు ఎదురపల్లి కాశన్న, సుదర్శన్ రెడ్డి, ధర్మేందర్, తదితరులు ఉన్నారు.

జన జాతర బహిరంగ సభను జయప్రదం చేయండి

• కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి



ఊరుకొండ : హైదరాబాద్‌లోని తుక్కుగూడలో శనివారం రాహుల్ గాంధీ అధ్యక్షత నిర్వహిస్తున్న జన జాతర బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు భారీగా తరలివచ్చి జయప్రదం చేయాలని కాంగ్రెస్ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రంలో ఆయన నవ తెలంగాణతో మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ఎన్నికల మేనిఫెస్టోను బహిరంగ సభలో విడుదల చేస్తున్నట్లు ఆయన తెలి పారు. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలు కొనసాగుతుందని, ప్రజలు ఎలాంటి అపోహలకు పోకుండా కాంగ్రెస్ గెలుపు కోసం సహకరించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి రావాలంటే కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛందంగా కష్ట పడి పని చేయాలన్నారు. మండలం నుండి ప్రతి ఒక్కరు జన జాతర భారీ బహిరంగ సభకు పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలన్నారు.

వివాహ వేడుకలో వంగ రాజశేఖర్ గౌడ్



కొల్లాపూర్ రూరల్ : కొల్లాపూర్ మండల పరిధిలోని చౌటబెట్ల గ్రామానికి చెందిన భూపని లింగమ్మ, గోపి ఆహ్వానం మేరకు తడకల తండాలో జరిగిన వారి కుమార్తె ఝాన్సీ, నరేష్‌ల వివాహ వేడుకకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశం

ఉప్పునుంతల : మండలంలోని అన్ని గ్రామాల నుండి పార్టీ కార్యకర్తలు పెద్దమొత్తంలో తరలి రావాలని గురువారం బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు రవీంద్రరావు నాగర్‌కర్నూల్ పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం ఉదయం 10గంటలకు బీకే ఫంక్షన్ హాల్‌లో నిర్వహించే అచ్చంపేట నియోజకవర్గ స్థాయి పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్యే డాక్టర్ గువ్వల బాలరాజు, నాగర్‌కర్నూల్ బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్. ప్రవీణ్ కుమార్ తదితరులు హాజరవుతున్న ఈ సమావేశానికి అన్ని గ్రామాల ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు బీఆర్ఎస్ గ్రామకమిటీ అధ్యక్షులు, వివిధ అనుబంధ పార్టీ కమిటీలు, యూత్ కమిటీలు, మహిళా కమిటీలు, వార్డు కమిటీలు, మండలంలోని అన్ని స్థాయిల ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, మహిళలు, యువ నాయకులు బీఆర్ఎస్ విస్తృతస్థాయి సమావేశా నికి భారీగా తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

నవతెలంగాణ
నమ్మిన తెలుగు దినపత్రిక
జోగులాంబ - గద్వాల
శుక్రవారం | ఏప్రిల్ 05, 2024 | www.navatelangana.com

వివాహ వేడుకల్లో వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి

నవతెలంగాణ - ధరూర్



మండల పరిధి లోని ర్యాలం పాడ్ గ్రామానికి చెందిన సోలపురం తాయప్ప కుమారుని వివాహానికి ధరూర్ మండల వైస్ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి హాజరైయ్యారు. ఈ వివాహ కార్యక్రమంలో భారాస సీనియర్ నాయకులు విజయ్ రెడ్డి భాస్కర్ రెడ్డి, బాలు ఫీల్డ్ అసిటెంట్ గుర్రం నర్సింహులు,లక్ష్మన్న చిన్న తాయప్ప ఆంజనేయులు, నాయకులు పాల్గొన్నారు

వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం

నవతెలంగాణ - ఇటిక్యాల



మండల పరిధిలోని బీచుపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని కొండపేట గ్రామంలో మహిళా సమైక్య ఆధ్వర్యంలో వరి కొను గోలు కేంద్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా బీచుపల్లి ఐకేపీ సెంటర్ ఇంచార్జ్ మహేశ్వరమ్మ, సరస్వతి మాట్లాడుతూ.. రైతులు యాసంగి స్పందించిన వరి పంటకు ఏ గ్రేడ్ రకానికి క్వింటాల్ కు 2203 రూపాయల ప్రకారం ప్రభుత్వం చెల్లించడం జరుగుతుందన్నారు. రైతులు సెంటర్ కు వరి ధాన్యం తరలించేటప్పుడు తేమ 17వాతం వచ్చేలా చూసుకోవాలని తెలిపారు.

వివాహ వేడుకలకు ఎమ్మెల్యే తనయుడు హాజరు



నవతెలంగాణ-ధరూర్

దరూర్ మండల పరిధిలోని వివిధ గ్రామాలల్లో జరిగిన పెళ్లిళ్లకు గద్వాల ఎమ్మెల్యే బి క్రిష్ణ మోహన్ రెడ్డి తనయుడు బండ్ల సాయి సాకేత్ రెడ్డి వివాహలకు హాజరై నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు.

వాహనాల తనిఖీల్లో రూ.4.74 లక్షలు సీజ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

లోక్ సభ ఎన్నికల కోడ్‌లో బాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీస్ స్టేషన్ ల పరిధిలో,సరిహద్దు చెక్‌పోస్టులలో పోలీస్ అధికారులు విస్తృతంగా వాహనాల తనిఖీలు చేపట్టి రూ.4.74 లక్షలు సీజ్ చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటి కి అప్పగించినట్లు జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు.గురువారం పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో గట్టు పోలీస్ స్టేషన్ పరిధిలో ఏలాంటి రశీదులు లేని రూ.2.76 లక్షలు ఉండవెల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని పుల్లూరు చెక్ పోస్టు వద్ద రూ.1.98 లక్షలు సీజ్ (మొత్తం 4,73,500/- రూపాయలు) చేసి జిల్లా ఎన్నికల గ్రీవెన్స్ రిడ్రెసల్ కమిటీకి పోలీస్ అధికారులు అప్పగించినట్లు ఎస్పీ తెలిపారు.ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నందున జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో ఎవరైన 50 వేల రూపాయల కొద్దీ ఎక్కువ డబ్బులను తీసుకువెళ్లరాదని ఒక వేళ తీసుకెళ్తే తగిన రశీదులు ,పత్రాలు వాటి వివరాలు వెంట తీసుకెళ్ళాలని జిల్లా ఎస్పీ ప్రజలకు సూచించారు.

గృహప్రవేశానికి 'బండ్ల రాజశేఖర్ రెడ్డి '



నవతెలంగాణ - ధరూర్

కేటీ దొడ్డి మండలం రంగాపురం గ్రామానికి చెందిన పెద్ద జయన్న ఇంటి గృహప్రవేశానికి గద్వాల్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి హాజరైయ్యారు.గద్వాల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బండ్ల రాజశేఖర్ రెడ్డి, నరేందర్ రెడ్డి,అడవిరాల చెరువు నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

తై బజారు మున్సిపల్ సిబ్బంది వసూలు



నవతెలంగాణ - ఆత్మకూర్

ఆత్మకూరు పట్టణంలో నిర్వహిస్తున్న తైబజార్ మార్చితో గడువు ముగియడంతో తిరిగి కొత్త వారిని నియమించటానికి ఎన్నికల కోడ్ అమలు ఉన్నందున మున్సిపల్ సిబ్బంది ప్రతి బజారుకు తిరిగారు. వివిధ వ్యాపారస్తులతో తే బజారు వసూలు చేశారు. కావున వ్యాపారస్తులు సహకరించి అందరూ వ్యాపారస్తులు సిబ్బందికి సహకరించాలని వారు కోరారు.

వివాహ వేడుకలో ప్రశాంత్ కుమార్ రెడ్డి



నవతెలంగాణ - ఆత్మకూరు

వనపర్తి జిల్లా అమరచింత మండలం చిన్న కడుమూరు గ్రామంలోని వి గోపాల్ రెడ్డి కూతురు వివాహ వేడుకలో నారాయణపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కే ప్రశాంత్ కుమార్ రెడ్డి హాజరైయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో నర్వ మండలం కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు శరణప్ప, జగన్మోహన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నేడు మండలంలో విద్యుత్ అంతరాయం

నవతెలంగాణ - మదనాపురం

మదనాపురం మండలంలో నేడు విద్యుత్ అంతరాయం ఏర్పడనున్నట్లు ఏఇ నరసింహులు తెలిపారు.గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. 33కేవి లైను, మరమ్మత్తుల పనుల ధృష్ట్యా మదనాపురం,రామన్ పాడ్,కొత్తపల్లి సబ్ స్టేషన్ లలో విద్యుత్ సరఫరా కాకుండా రెండు గంటల పాటు నిలుపుతామన్నారు. సాయంత్రం నాలుగు గంటల నుండి ఆరు గంటల వరకు కరెంటును నిలిపివేస్తున్నట్లు ఆయన సూచించారు.ప్రజలందరూ గమనించి సహకరించాలని కోరారు.

తాగునీటి సరఫరా పై పర్యవేక్షణ : కలెక్టర్

నవ తెలంగాణ - జోగులాంబ గద్వాల



జిల్లాలో తాగునీటి సరఫరాను ప్రతిరోజు పర్యవేక్షిస్తూ సక్రమంగా నిర్వహిస్తే ఎటువంటి తాగునీటి ఇబ్బందులు ఎదురు కావని జిల్లా కలెక్టర్ బీఎం సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు గ్రామ పంచాయతీల్లో ప్రతి రోజు త్రాగునీటి సరఫరాను పర్యవేక్షిస్తూ ప్రజలకు ఎక్కడ, ఎలాంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా సజావుగా త్రాగునీటి సరఫరా చేసేందుకు ఏమైనా లికేజిలు , మరమత్తులు ఉంటే వెంటనే పరిష్కరించాలన్నారు. స్థానికంగా అందుబాటులో ఉన్న నీటి వనరులతో రూపొందించిన ప్రత్యామ్నాయ వ్యవస్థలను వినియోగించుకుంటూ గ్రామ స్థాయిలో రానున్న రెండు నెలలకు తాగునీటి సరఫరా కార్యాచరణ రూపొందించుకోవాలనిసూచించారు. పట్టణాలలో, గ్రామాలలో తాగునీటి సరఫరా ఇబ్బందులు ఉన్న ప్రాంతాలకు ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా నీటి సరఫరా చేయాలని , ట్యాంకుల నుంచి నల్లాలకు నీటిని సరఫరా చేసే క్రమంలో ఎక్కడ పైప్ లైన్స్ లీకేజీ కాకుండా,వాల్వుల వద్ద సమస్యలు తలెత్తకుండా తరచుగా అధికారులు, సిబ్బంది పర్యవేక్షణ చేయాలన్నారు. ఈ వేసవిలో ఎక్కడ నీరు వృధా కాకుండా ప్రజలకు అధికారులు తెలిపారు. విషయంలో ఆయా గ్రామాల ప్రత్యేక అధికారులు, పంచాయతీ కార్యదర్శులు తగు జాగ్ర త్తలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని నాలుగు పుర పాలికల్లో కూడా తాగునీటి సమస్యలు తలెత్తకుండా సంబంధిత అధికారులు,సిబ్బంది అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. తాగునీటి సరఫరాలో ఉత్పన్నమయ్యే సమస్యలను వెంటనే గుర్తించి వాటిని సత్వరం పరిష్కారం అయ్యే విధంగా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని అన్నారు.

అలంపూర్‌లో సమస్యలను పరిష్కరించాలి

- సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అధికారులకు వినతిపత్రాలు

నవ తెలంగాణ-అలంపూర్



అలంపూర్ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సీపీఐ)ఎం) ఆధ్వర్యంలో గురువారం తాహసిల్దార్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగాసీపీఐ(ఎం) జిల్లా నాయకులు జి.రాజు, మండల కార్యదర్శి బి.నరసింహ మాట్లాడుతూ అలంపూర్ పట్టణంలోని ఆయా వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్లు పూర్తిస్థాయిలో వేయడం లేదన్నారు. గత ప్రభుత్వం నిధులు మంజూరు చేసిన సిసి రోడ్ల పనులు పూర్తి చేయలేదన్నారు. ఆయా ప్రాంతాల్లో వీధిలైట్లు వెలగడం లేదని, కోతుల బెడద వల్ల సర్వీసు వైర్లు తెగిపోతున్నాయన్నారు. కొన్ని వార్డుల్లో డ్రైనేజీ కాలువలు, మురికి నీరు రోడ్లపై పారుతున్నాయని, సీసీ రోడ్లు, డ్రైనేజీ నిర్మించాలని నాయకులు డిమాండ్ చేశారు. శ్రీశైలం ప్రాజెక్టు పరిధిలో ఉన్న కొత్త పంపులను పూర్తిస్థాయిలో ఏర్పాటు చేసి వాటిని వినియోగంలోకి తీసుకురావాలని డిమాండ్ చేశారు. అలాగే 2009 వరద బాధితులకు కేటాయించిన ఇండ్ల స్థలాలను నేటికీ పంపిణీ చేయలేదని విమర్శించారు. వరద బాధితుల కోసం ప్రభుత్వం 43ఎకరాల స్థలం కేటాయించిన ఇప్పటివరకు వరద బాధితులకు ఇండ్ల పట్టాలు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం స్పందించి ఇప్పటికైనా అలంపూర్ పట్టణంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. తాహసీల్దార్ కార్యాలయంలో, మున్సిపల్ కార్యాలయంలో అధికారులు ఎన్నికల శిక్షణకు వెళ్లడంతో కార్యాలయ సిబ్బందికి వినతి పత్రాలు అందజేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో సీపీఐ(ఎం) నాయకులు వెంకటస్వామి, గంగన్న, సిద్ధయ్య, ఆశన్న ఉన్నారు.

రాత్రి పూట గస్తీ పెంచాలి: సీపీఐ



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

రాత్రి పోలీసుల వైఫల్యాలు స్పష్టంగా కన్పిస్తున్నాయిని సీపీఐ జిల్లా కార్యదర్శి బి ఆంజనేయులు పేర్కొన్నారు ఈమెరకు గురువారం మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు ఎంత మంది దొంగలపై, క్రిమినల్స్ పై చర్యలు తీసుకున్నారో ప్రజలుకు తెలియాల్సిన అవసరం ఉంది.ప్రజల భయంతో అయోమయం చెందుతున్నారని కొన్ని నెలలుగా ఇలాంటి దొంగతనాలు సంఘటనలు జరుగుతున్నాయని దీనిపై పోలీస్ శాఖ ఏకేసులో ఎంత లవరకు పురోగతి సంధించిందో ప్రజలకు చెప్పనందున పైగా జాగ్రత్తగా ఉండలని ఆటోల ద్వారా ప్రచారం చేయటంవలన కొంత ప్రజలు ఇంకా ఆందోళనకు గురువుతున్నారని పేర్కొన్నారు.జిల్లా ఏర్పడిన తర్వాతే దొంగతనాలు ఎక్కువైనాయన్నారు. రాత్రి పూట విధి గల్లీ పెట్రోలింగ్ పోలీసులను ఏర్పారచి నిఘా పరివేక్షణ చేయాలని కోరారు. రాత్రి ఎమర్జెన్స్ టీమ్ అండ్ నెంబర్ కేటాయించి సంఘటనల పట్ల స్పాట్ లో వెళ్లి బాధితులకు రక్షణ కల్పించే విధంగా ఉండాలన్నారు %బ్రా% విజయకుమార్ ఉన్నప్పుడు దొంగలకు దౌర్జన్య కారులకు ధడా పుట్టించారని తెలిపారు పైరవికారుల, బ్రోకర్ల దంధాలపై కఠినంగా వ్యవహరించాలన్నారు %బాజూ% ఆఫీస్ కీ ఖాద్దార్ చొక్కాలతో కార్లతో వచ్చేవారికే కాకుండా బైక్ లపై వచ్చే సామాన్యులకు ఉద్యమకారులకు కూడా అనుమతి,అవకాశం ఇవ్వాలని కోరారు ఒత్తిడిలకు తాలోగ్గకుండా పిర్యాదులు వచ్చిన వెంటనే పరిస్కారం చేయాలని డిమాండ్ చేశారు.జిల్లాలో జరిగే అన్ని దొంగతనాలకు అక్రమ దందాలను ఉక్కుపాదంతో అణిచివేయాలని పోలీస్ అధికారులకు విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం అశన్న,కాశీం, ప్రవీణ్, అనుమేష్ తదితరులు పాల్గొన్నారు

కస్తూర్బా బాలికల పాఠశాలను సందర్శించిన

నవతెలంగాణ - చిన్నంబావి



మండల కేంద్రంలోని కస్తూర్బి బాలికల పాఠశాలను వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ ఆర్ .లోకనాథ్ రెడ్డి సందర్శించారు. మండల పరిధిలోని బాలికల కస్తూర్బా పాఠశాలలో గత మూడు రోజుల నుండి నీళ్ల సదుపాయము లేక తీవ్ర ఇబ్బంది పడుతున్న విషయం చిన్నంబావి మండల కస్తూరిబా పాఠశాల ప్రిన్సిపల్ స్థానిక జడ్పిటిసి కేసిరెడ్డి వెంకట్రామమ్మకు తెలియజేయగా తక్షణమే జడ్పీ చైర్మన్ దృష్టికి మరియు మిషన్ భగీరథ అధికారులకు కస్తూర్బా పాఠశాలలో 200 మంది విద్యార్థులు నీటి సమస్యతో చాలా ఇబ్బంది పడుతున్న విషయం తెలియజేయగా తక్షణమే పరిష్కరించాలని జడ్పీ చైర్మన్ జిల్లా అధికారులకు ఆదేశించారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకొని సమస్య పరిష్కారం చేసి భగీరథ వాటర్ ను చిన్నంబావి మండల కస్తూర్బా పాఠశాలకు ఇవ్వడం జరిగినది స్థానిక జడ్పిటిసి తో పాటు వనపర్తి జిల్లా జడ్పీ చైర్మన్ లోకనాథ్ రెడ్డి కస్తూర్బా పాఠశాలను సందర్శించి విద్యార్థినీయులతో చర్చించి వారి యొక్క సమస్యలను తెలుసుకొని ఇకనుండి నీటి సమస్య రానివ్వకుండా అధికారులను ఆదేశించడం జరిగిందన్నారు. విద్యార్థినీలు చక్కగా చదువుకొని ప్రతి ఒక్కరు పోటీ తత్వంతో మంచి మార్కులు సాధించి ఉన్నత శిఖరాలకు ఎదగాలని ఉపాధ్యాయులకు మండలానికి జిల్లాకి మన రాష్ట్రానికి మంచి పేరు తేవాలని ఈ ఈసందర్భంగా జడ్పీ చైర్మన్ విద్యార్థులకు ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ రమాదేవి పాఠశాల సిబ్బంది ఉన్నారు

ఎండాకాలంలో నీటి వసతులను కల్పించాలి



- మండల స్పెషల్ ఆఫీసర్ మల్లిఖార్జున్

నవతెలంగాణ - మదనాపురం

ప్రస్తుత ఎండాకాలంలో గ్రామాలలో త్రాగునీటి వసతులను కల్పించాలని మండల స్పెషల్ ఆఫీసర్,వనపర్తి జిల్లా ఎస్సీ కార్పొరేషన్ ఈడి మల్లిఖార్జున్ అన్నారు.మదనాపురం మండలంలో ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులతో గురువారం నీటి వనరులపై మాట్లాడారు.వేసవి కాలం ఉన్నందున ఇంటింటికీ వచ్చే నీటిని సక్రమంగా అందించాలన్నారు. అవసరమైతే వ్యవసాయ బోర్లను రైతుల దగ్గర నుండి కిరాయికి తీసుకొని నీటి కొరతను తీర్చాలని సూచించారు.ప్రజలు నీటిని పొదుపుగా వాడేటట్లు చూడాలన్నారు.ఇండ్ల దగ్గర ఉన్న నల్లాలకు ఆన్,ఆఫ్లను బిగించుకునేటట్లు వివరించాలన్నారు. గ్రామాలలో ఉపాధి పనులు చేస్తున్న కూలీల దగ్గర ఆశా వర్కర్లు అందుబాటులో ఉండి వారి క్షేమం కోసం ఓఆర్ఎస్ లను అందించేందుకు చర్యలు తీసుకోవాలని స్థానిక వైద్య సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎంపీడీఓ చెన్నమ్మ ,ఎంపీఓ పుష్ప,మిషన్ భగీరథ ఏఈ శివానంద్, వైద్యాధికారిణి డాక్టర్ భవాని రెడ్డి, హెల్త్ సూపర్వైజర్ ప్రమీల,ఆయా గ్రామాల పంచాయతీ కార్యదర్శులు ఉన్నారు.

12వ అంబేద్కర్ ఆలోచన పండుగ



నవతెలంగాణ - గట్టు

మండలం లోని, గోర్లఖాన్ దొడ్డి, సల్కపురం గ్రామాలలో అంబేద్కర్ ఆలోచన పండుగ కరపత్రాలు ఆవిష్కరణ జోగులాంబ గద్వాల జిల్లా లో ఏప్రిల్ 12న ఉదయం 10 గంటలకు జరిగే అంబేద్కర్ ఆలోచన పండగ ర్యాలీ, సభ కార్యక్రమ కరపత్రాలు గట్టు మండలం, గోర్లఖాన్ దొడ్డి గ్రామంలో నాయకులు వసంత్ అధ్వర్యంలో ఆవిష్కరించారు గద్వాల జిల్లా కేంద్రంలో ఉదయం 10 గంటలకు అంబేద్కర్ చౌరస్తా నుంచి ర్యాలీతో ప్రారంభించి కేఎస్ ఈవెంట్ హాల్ నందు సభ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ కాశీం హజరౌతున్నాట్టు తెలిపారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ తన జీవితమంతా సమయం ఇచ్చి దేశంలో కోట్లాదిమంది బతుకులను బాగు చేసిండు భారత రాజ్యాంగం ద్వారా అన్ని వర్గాలకు సమన్వయం చేశారు. మనము ఆయన కోసం ఏప్రిల్ 12 న ఒక రోజు సమయం కేటాయించి, జిల్లాలో అత్యధిక జనాభా ఉన్న దళిత, బహుజనులు అన్ని వర్గాల వారు, ప్రజా సంఘాలు ,ఉద్యోగస్తులు, ఉపాధ్యాయులు,అంబేద్కర్ వాదులు , నాయకులు,ప్రతి ఒక్కరు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో నాయకులు వసంత్, డి, నర్సింహులు ఎంపీటీసీ బోజన్న నాయుడు, మాజీ సర్పంచ్ సిద్దప్ప, విరారెడ్డి, బోయ విరేశ్, ఆంజ నేయులు, సింగిల్ విండో తిమ్మప్ప, ప్రభు, శాంతి రాజు, పి, రాజు , నర్సింహులు,నారాయణ, డేవిడ్, వెంకట్ రాముడు, బుడ్డయ్య పాల్గొన్నారు

నూతన గృహప్రవేశానికి నాయకులు హాజరు



నవతెలంగాణ - చిన్నంబావి

మండల పరిధిలోని పెద్దమారు గ్రామంలో బిజెపి మండల అధ్యక్షుడు జగ్గారి.శ్రీధర్ రెడ్డి డేం, పుట్టుశారి కార్యక్రమానికి ఆహ్వాన మేరకు పాల్గొని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మంత్రి జూపల్లి కృష్ణారావు అనుచరులు గురువారం పెద్ద మార్ గ్రామంలో నిర్మించిన వారి నూతన గృహప్రవేశం వారి ఇంటిదగ్గర జరిగిన వారి కూతురు పుట్టుశారి కార్యంలో హజరైయ్యారు. వారి కూతురిని అక్షింతలు వేసి ఆశీర్వదించిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పెబ్బేటి రామచంద్రారెడ్డి ఈటిక్యాల కృష్ణప్రసాద్ యాదవ్ పసుపుల రంజిత్ కుమార్ బడికెల బాలు యాదవ్ పెబ్బేటి తేజారెడ్డి వడ్డెమాన్ బిచ్చన్న యుగంధర్ గౌడ్ కాంతారెడ్డి జయరామ్ రెడ్డి మధు తదితరులు పాల్గొన్నారు

దాహర్తి తీరుస్తున్న చలివేంద్రాలు



నవ తెలంగాణ - ఆత్మకూరు

ఆత్మకూరు పట్టణంలో వివిధ ప్రాంతాలలో ఏర్పాటుచేసిన చలివేంద్రాలు ప్రజలకు ,వివిధ పనులు నిమిత్తం ఆత్మకూరు పట్టణానికి వచ్చిన వారికి దాహర్తిని తీరుస్తున్నాయి. పట్టణంలోని పోలీస్ స్టేషన్ ముందర మున్సిపల్ వారి ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. అదేవిధంగా అమర చింత రోడ్డు నందు శృతి జువిలర్స్ అధినేత గాడి లక్ష్మీనారాయణ వారి తల్లిదండ్రులు గాడి నాగమనెమ్మ ,భీమలింగం జ్ఞాపకార్థం చలివేంద్రాన్ని ఏర్పాటు చేశారు. వీటి ద్వారా ప్రజలు ఎంతగానో ఉపశమనం పొందుతూ.. నిర్వాహకులకు అభినందనలు తెలియజేస్తున్నారు.

ముస్లిం పేదలకు రంజాన్ దుస్తులు పంపిణి

- సంతోషంగా పండుగను జరుపుకోవాలి
- నూరే మస్జిద్ కమిటీ సభ్యులు



నవతెలంగాణ - మదనాపురం

ముస్లిం కుటుంబాలు రంజాన్ పండుగను సంతోషంగా జరుపుకోవాలని నూరే మస్జిద్ కమిటీ సభ్యులు ఆకాంక్షించారు.మదనాపురం మండలంలోని దుప్పల్లి గ్రామ మస్జీదులో నిరుపేద ముస్లింలకు కమిటి సభ్యులు రంజాన్ పండుగను పురస్కరించుకుని గురువారం నూతన దుస్తులను అందజేశారు.ఈ సందర్భంగా కమిటి అధ్యక్షులు ఖాజామైనద్దిన్ మాట్లాడారు.ప్రతి సంవత్సరం గ్రామంలోని నిరుపేద ముస్లింలకు మస్జీద్ కమిటి తరుపున బట్టలను పంపిణి చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.కార్యక్రమంలో ముస్లిం సోదరులు నజీర్,ఖాసీం,పాషా,సుల్తాన్, ఇమామ్ తదితరులు ఉన్నారు.

నిరుపయోగంగా పశువుల నీటి తొట్టి



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల కేంద్రమైన ఊట్కూర్‌లోని పశువుల ఆస్పత్రిలో పశువుల నీళ్లు తాగడానికి కోసం ఏర్పాటు చేసిన నీటి తొట్టి గత కొన్ని నెలల నుండి నిరుపయోగంగా మారింది. ఆస్పత్రికి రైతులు తీసుకొచ్చిన పశువులకు తాగడానికి నీళ్లు దొరకలేని పరిస్థితి ఏర్పడింది. వేసవికాలంను దృష్టిలో ఉంచుకొని నిరుపయోగంగా ఉన్న నీటితొట్టిని వినియోగంలోకి తీసుకుని వచ్చి ఆస్పత్రికి రైతులు తీసుకువచ్చిన పశువులకు నీరు త్రాగడానికి ఉపయోగంలో ఉండేటట్లు చూడాలని రైతులు పశువుల పెంపకదారులు సంబంధిత అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

కరెంటు పోల్‌ను ఢీకొట్టిన లారీ



నవతెలంగాణ - నర్వ

నర్వ మండల పరిధిలోని రాయికోడ్ గ్రామం బస్టాండ్ కూడలిలోని విద్యుత్ పోల్‌ను ఇసుక తరలిస్తున్న టారస్ లారీ ఢీ కొట్టింది. గ్రామంలో సీసీ రోడ్డు పనుల నిమిత్తం ఇసుక తీసుకొస్తున్న లారీ గురువారం సాయంత్రం అతి వేగంగా రావడంతో అదుపు తప్పి రాయికోడులోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, అంగన్వాడీ కేంద్రంతోపాటు అటువైపు ఉన్నటువంటి కుటుంబాలకు విద్యుత్ సరఫరా వెళ్లే కరెంటు పోలును ఢీకొట్టడంతో కరెంటు పోలు విరిగి లారీపై పడింది. దీంతో లారీ అటు ఇటు కదలక నిలిచిపోయింది. దీంతో గ్రామంలోని కొన్ని కుటుంబాలకు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. వీలైనంత త్వరగా సమస్యను పరిష్కరించి విద్యుత్ సరఫరాను యధావిధిగా కొనసాగించే విధంగా విద్యుత్ సిబ్బంది చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ప్రమాదవశాత్తు రైలు కిందపడి ఓ మహిళ మృతి



నవతెలంగాణ-మక్తల్

మక్తల్ పట్టణం సమీపంలో గార్లపల్లి గ్రామం రైల్వే ట్రాక్ సమీపంలో ప్రమాదవశాత్తు రైలు కిందపడి ఓ మహిళ మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు గురువారం ఉదయం పొలాలకు వెళ్తున్న వ్యక్తులు రైలు పట్టాలపై ఓ మహిళ శవం పడి ఉండడాన్ని గుర్తించారు. ఈ విషయంను రైల్వే పోలీసులకు చేరవేశారు. రైల్వే ట్రాక్ సమీపంలోనే ఉన్న కొత్త గార్లపల్లి గ్రామానికి చెందిన పోలమ్మ(50)గా మృతి చెందిన మహిళను స్థానికులు గుర్తించారు. మృతురాలికి మతిస్థిమితం సరిగ్గా లేదని అంటున్నారు. అర్ధరాత్రి తర్వాత ఇంటి నుండి బయటికి వెళ్లినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఇవాళ తెల్లవారు జామున రైలు ప్రమాదంలో మృతి చెంది ఉంటుందని భావిస్తున్నారు. తల, శరీరం భాగాలు వేరువేరుగా పడి ఉన్నాయి.

సైబర్ భద్రతపై అవగాహన సదస్సు



నవ తెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని పులిమామిడి గ్రామ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులలో సైబర్ నేరాలు ఆన్‌లైన్ మోసాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎస్సై శ్రీనివాసులు హాజరై విద్యార్థులకు అవగాహన కల్పించారు. అనంతరం అంబాసిడర్లుగా పాఠశాల విద్యార్థులు జి.రవళి, నవీన, మహేశ్వరి, వివేకులు వ్యవహరించారు. సైబర్ అంబాసిడర్స్ సైబర్ నేరాలు ఎలా జరుగుతాయో వాటిని ఎలా అధిగమించాలో విద్యార్థులు వివరించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి.చంద్రశేఖరయ్య, గైడ్ టీచర్ జి.నరేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహప్రవేశ వేడుకలో కాంగ్రెస్ నాయకులు



నవతెలంగాణ - ఊట్కూర్

మండల పరిధిలోని ఓబ్లాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు భీమయ్య గౌడ్ నూతన గృహప్రవేశానికి మాజీ మంత్రి స్వర్గీయ ఎల్లారెడ్డి కుమారుడు ఎల్కోటి లక్ష్మీకాంత్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు కుక్క లింగం, రవికుమార్, సత్యనారాయణ, అశోక్, వెంకటేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

ఐకేపీ వరి కొనుగోలు కేంద్రం ప్రారంభం



నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూలు మండల పరిధిలోని శ్రీపురం గ్రామంలో గురువారం ఐకేపీ గ్రామ సమైక్య మహిళా సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని డీఆర్‌డీఏ డీపీఎం అరుణాదేవి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాన్ని గ్రామ పరిధిలోని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కొనుగోలు కేంద్రానికి వచ్చే రైతులు దాన్యంలో తేమ శాతం తక్కువగా ఉండేలా, తాలు లేకుండా చూసుకోవాలన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 104 కొనుగోలు కేంద్రాలకు గాను జిల్లా వ్యాప్తంగా 40 కేంద్రాలను ఏర్పాటు చేసి, కొనుగోలను ప్రారంభించినట్లు ఆమె తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు వచ్చే రైతులకు ఎలాంటి అసౌకర్యం లేకుండా ఎండలను దృష్టిలో ఉంచుకొని అందుకు తగ్గట్లు ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం ప్రభాకర్, సీసీలు, కమిటీ మెంబర్లు, గ్రామ ప్రజలు, రైతులు పాల్గొన్నారు.

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

నారాయణపేట

శుక్రవారం | ఏప్రిల్ 05, 2024 | www.navatelangana.com

పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలి

- సీఐటీయూ నాయకుల డిమాండ్



నవతెలంగాణ - ఊట్కూర్

ఉపాధి పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని సీఐటీయూ జిల్లా అధ్యక్షులు కార్యదర్శిలు జి.వెంకట్రాం రెడ్డి, బాల్ రామ్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బాలప్ప డిమాండ్ చేశారు. మండల పరిధిలోని పగిడిమర్రిలో ఉపాధి హామీ కేంద్రాల్లో సమస్యల పరిశీలనకై వెళ్లిన సందర్భంలో సీఐటీయూ వ్యవసాయ కార్మిక సంఘం బృందానికి జైతున్ బేగం ఉపాధి పనికి సంవత్సరం కూతురు, 5 సంవత్సరాల కుమారుణ్ణి తీసుకొని పనికి వెళ్లాల్సిన కడు పేదరికం మా హృదయాన్ని కలిచి వేసిందన్నారు. ఉపాధి చట్టం ప్రకారం పని కేంద్రంలో పిల్లలను చూసుకునేందుకు ఒక కూలిని నియమించాలన్నారు. తాగునీటి సౌకర్యం కల్పించి, నీడకు టెంట్ ఏర్పాటు చెయ్యాలన్నారు. వారం వారం కూలీ డబ్బులు చెల్లించాలని డిమాండ్ చేశారు.

ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : కలెక్టర్



నవతెలంగాణ - నారాయణపేట రూరల్

వేసవి కాలంలో జాగ్రత్తలు పాటిస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలి ఉష్ణోగ్రతలు అధికంగా నమోదు అవుతున్నందున, ఎండ తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఎండ దెబ్బ తగలకుండా ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. గురువారం కలెక్టర్ కార్యాలయం నుండి ఎండ దెబ్బ తగిలితే తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ నారాయణపేట రెంజ్ అలర్ట్‌గా ప్రకటించిందని రానున్న మూడు రోజులలో ప్రజలు ఎండల్లో బయట తిరగకుండా జాగ్రత్త వహించాలని, అత్యవసర పరిస్థితి అయితే తప్ప ప్రజలు బయటికి రాకూడదని తెలిపారు. బయటకు వెళ్ళితే తెల్లటి వస్త్రాలు, టోపీ ధరించాలన్నారు. 11గంటల నుండి సాయంత్రం 4గంటల మధ్యలో ఎట్టి పరిస్థితులలో ఇండ్ల నుంచి బయటకు రావొద్దని ప్రజలకు తెలిపారు. ఎండాకాలంలో మధ్యాహ్నం 2 నుంచి 4గంటల వరకు వంట నివారించాలని, ఎండలలో పనిచేయవద్దని ఆల్కహాల్, టీ, కాఫీ, స్వీట్స్, చల్లని డ్రింక్స్ తీసుకోవద్దని, చెప్పులు లేకుండా బయట నడవవద్దన్నారు. చిన్నారులు, వయోవృద్ధులు ఇంటికే పరిమితం కావాలని, ప్రతిరోజు సరిపడ నీరు తీసుకోవాలన్నారు. వదులుగా ఉన్న దుస్తువులను ధరించాలని, బయటికి వెళ్ళేటప్పుడు గొడుగు లేదా టోపీని దరించాలన్నారు. ద్విచక్ర వాహనాలపై సుదూర ప్రయాణాలు చేయకూడదని, సూర్యుని కిరణాలు శరీరంపై పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఎండలో పనిచేసే కార్మికులు తరచుగా నీటితో పాటు ఓఆర్ఎస్ ద్రావణాన్ని తీసుకోవాలన్నారు. తద్వారా వడదెబ్బ నుండి శరీరాన్ని కాపాడుకోవచ్చున్నారు. చర్మంపై ఎర్రటి దద్దుర్లు, చర్మం పొడిబారడం లాంటివి చర్మంపై వస్తున్న మార్పులను గమనించాలని, అధిక శరీర ఉష్ణోగ్రత, అలసట, నోరు ఎండి పోవడం, తలనొప్పి, ఒళ్లు నొప్పులు, వాంతులు, జ్వరం వంటి లక్షణాలు కనిపిస్తే సమీప ప్రభుత్వ ఆస్పత్రులలో సంప్రదించి చికిత్స, అవసరమైన మందులు పొందాలన్నారు. ఓఆర్ఎస్ ప్యాకెట్లు, ఫ్లూయిడ్స్ అవసరమైన అన్ని రకాల మందులు ఆరోగ్య కేంద్రాలలో అందుబాటులో ఉన్నాయన్నారు. ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ఈ వేసవిలో జాగ్రత్తలు పాటిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలన్నారు.

గ్రామాలలో నేటి ఎద్దడి లేకుండా చూడాలి

- సూపర్వైజర్‌లు అంగన్వాడి సెంటర్లకు తనిఖీ చేయాలి
- జడ్పీటీసీ, ఎంపీపీ





నవతెలంగాణ - ఊట్కూర్

మండలంలోని అన్ని గ్రామాలలో నీటి ఎద్దడి లేకుండా చూడాల్సిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని జడ్పీటీసీ అశోక్ గౌడ్, ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్నం 2గంటలకు మండల సర్వ సభ్య సమావేశం ప్రారంభం కావాల్సిన ఉండగా దాదాపు 40 నిమిషాలు ఆలస్యంగా సమావేశం ప్రారంభం సమావేశానికి ఉద్దేశించి ఆయా శాఖల అధికారులు తమ తమ నివేదికలను సభా దృష్టికి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ ఏవో గణేష్ మాట్లాడుతూ రైతులకు ప్రభుత్వం కల్పించే పథకాల గురించి వివరించారు. ఈ సందర్భంగా చిన్నపొర్ల గ్రామ ఎంపీటీసీ రవిప్రసాద్ మాట్లాడుతూ గ్రామంలో రైతులకు నకిలీ విత్తనాలు అండగడుతున్నారని పేర్కొన్నారు. ఎంఈఓ వెంకటయ్య మాట్లాడుతూ తమ నివేదికను సభ దృష్టికి ఉంచారు. ఎంపీటీసీ రవిప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ చిన్నపొర్లలోని ఉన్నత పాఠశాలలో మధ్యాహ్నం భోజనంలో నాణ్యత లోపించిందని విద్యార్థులకు అన్నంలో పురుగులు వస్తుందని పేర్కొన్నారు. వీటికి ఎంఈఓ వెంకటయ్య స్పందించి అలాంటిది తన దృష్టికి రాలేదని నాణ్యత గల భోజనాన్ని అందించాలని వారికి ఆదేశిస్తామన్నారు. అనంతరం ఎంపీటీసీ హనుమంతు మాట్లాడుతూ ఊట్కూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల పాత బిల్డింగ్ కూల్చివేసి నెలలవుతున్న నూతన బిల్డింగ్ పనులు ప్రారంభం కావడం లేదని దీనితో విద్యార్థులకు ఇబ్బందులు తప్పడం లేదని పేర్కొన్నారు. త్వరలో నిర్మాణం పనులు ప్రారంభించాలని సభా దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం ఎంపీపీ ఎల్కోటి లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ ఐసీడీఎస్ సూపర్వైజర్లు ప్రతి సెంటర్‌కు తనిఖీ చేయాలన్నారు. ఇంతకీ మండలంలో సెంటర్లలో తనిఖీలు చేస్తున్నారా లేదా అని ఆమె ప్రశ్నించారు. ఊట్కూర్‌లో పరిశుద్ధం లోపం ఉందని మరోపక్క దోమలు అయిపోయాయని వెంటనే పరిశుద్ధ పనులు చేపట్టాలని దోమల నివారణ కోసం చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. ప్రతి గ్రామంలో ప్రతి పంచాయతీ కార్యదర్శి గ్రామాలు శుభ్రంగా ఉండేటట్టు చూడాలని దోమల నివారణ కోసం తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రైతులకు మట్టి కొట్టుకోవడానికి అనుమతులు ఇవ్వాలని బట్టీలు లాంటి వారికి మట్టి తరలించడానికి అనుమతులు ఇవ్వరాదని సంబంధిత రెవెన్యూ శాఖ అధికారికి ఎంపీపీ, ఎంపీటీసీ హనుమంతు సూచించారు. అక్రమంగా మట్టిని తరలించే వారిపై నిఘబెట్టి చట్టం ప్రకారం చర్యలు తీసుకోవాలన్నారు. సాదరణ సర్వసభ్య సమావేశానికి ఏ జెండా అంశాలు ప్రగతి నివేదికలో అన్ని శాఖల అధికారులు ప్రగతి నివేదికలు ఇవ్వకపోవడంతో ప్రగతి నివేదికలు కొన్ని శాఖలకు సంబంధించిన సమాచారం పొందుపరిచారు. ఇప్పటికైనా ప్రతి మండల సాధన సభ్య సమావేశానికి అన్ని శాఖల పూర్తిస్థాయి ఎజెండా అంశాలు ఉండేటట్టు సంబంధిత అధికారులు చూడాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మరోపక్క నివేదికలు సభా దృష్టికి ఉంచిన తర్వాత కొంతమంది అధికారులు సమావేశం పూర్తి అయిన తర్వాత వెళ్లకుండా మధ్యలోనే వెళ్లిపోయిన సంఘటనలు జరుగుతున్నాయని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

శాంతి భద్రతల పరిరక్షణకు కవాతు : ఎస్పై



నవతెలంగాణ - నారాయణపేట రూరల్

రాబోయే పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణ కొరకే సమశ్యాత్మకమైన గ్రామాలలో కవాతు నిర్వహిస్తున్నామని పేట ఎస్సై వెంకటేశ్వర్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పార్లమెంటు ఎన్నికల సందర్భంగా నారాయణపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని సమస్యాత్మక గ్రామాలైన బైరంకొండ, జలాల్పూర్, ఎక్లాస్పూర్ గ్రామాలలో పోలీసులు, కేంద్ర సాయుధ పోలీసు బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతు లోక్‌సభ ఎన్నికల సందర్భంగా శాంతి భద్రతల పరిరక్షణకు, ఎన్నికలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ప్రజలంతా నచ్చిన వ్యక్తికి ఓటు వేసేలా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరిగే విధంగా చూస్తామన్నారు. ప్రజలకు ఎన్నికల పట్ల ఆభద్రత భావం లేకుండా భరోసా కల్పిస్తామన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా ప్రజలు సహకరించాలని ఎస్సై కోరారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సాయుద పోలీస్ బలగాలు, పోలీసులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి



నవ తెలంగాణ - క్రిష్ణ

పాఠశాలకు వెళ్తూ రోడ్డు ప్రమాదంలో ఓ విద్యార్థి మృతి చెందిన దుర్ఘటన నారాయణపేట జిల్లా కృష్ణ మండలం పరిధిలోని కున్సి గ్రామ శివారులో చోటుచేసుకుంది. గురువారం మండలంలోని ఆలంపల్లి గ్రామానికి చెందిన కావలి ప్రకాష్ 9వ తరగతి చదువుతున్న విద్యార్థి ప్రతిరోజులాగానే ఉదయం, గ్రామం నుంచి కున్సి ప్రభుత్వ పాఠశాలకు సహపాఠీలతో సైకిళ్ళపై వెళ్తున్న సమయంలో కున్సి గ్రామ శివారులో అదే మార్గంలో పత్తి లోడుతో వెళ్తున్న ట్రాక్టర్ డ్రైవర్ నిర్లక్ష్యం వల్ల ట్రాక్టర్ ట్రాలీ, దురదృష్టవశాత్తు ప్రకాష్ సైకిలుకు తాకడంతో అదుపుతప్పి కింద పడడంతో ప్రకాష్ తల భాగంపై ట్రాలీ టైరు ఎక్కడంతో ప్రకాష్ అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ ఘటనను చూసిన తన సహపాఠీ మిత్రులు వెంటనే గ్రామస్తులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి గ్రామస్తులతో పాటు పోలీసులు చేరుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మక్తల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ సంఘటనతో కున్సి ప్రభుత్వ పాఠశాలతో పాటు తన సొంత గ్రామం ఆలంపల్లిలో విషాదకరమైన వాతావరణం నెలకొల్పింది. ప్రకాష్ తల్లిదండ్రుల రోధనా ఆకాశానికి తాకింది. ఈ ఘటనపై మృతుని తండ్రి హనుమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు కృష్ణ ఎస్సై షేక్ మహమ్మద్ నవీద్ తెలిపారు.

ఉపాధి పని ప్రదేశంలో సౌకర్యాలు నిల్

- చిన్నారులను వెంట తీసుకుని పని చేస్తున్న కూలీ



నవ తెలంగాణ - ఊట్కూర్

జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా పని ప్రదేశంలో కనీస సౌకర్యాలు లేవని ప్రజలు వాపోతున్నారు. పని ప్రదేశానికి చిన్నారులకు తీసుకుని వచ్చి కూర్చోబెట్టి కూలి పని చేసే పరిస్థితి ఉపాధి కూలీల్లో ఏర్పడింది. ఉదాహరణకు మండల పరిధిలోని పగిడిమారి గ్రామానికి చెందిన ఉపాధి కూలీ జైతున్ బేగం తమ ఇద్దరు చిన్నారులకు పని దగ్గర తీసుకుని వచ్చి చిన్నారులకు కూర్చోబెట్టి తాను కూలి పని చేసే పరిస్థితి ఏర్పడింది. పేదరికం ఎంత పని చేస్తుందో దీన్ని బట్టి అర్థమవుతుందని ప్రజలు చర్చించుకుంటున్నారు.

పని ప్రదేశంలో ప్రభుత్వం ఉపాధి కూలీల కు కనీస సౌకర్యాలు కల్పించాలని మండల ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి హామీ కూలీలకు కనీస వసతులు కల్పించాలి

- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు జోగు శంకర్

నవ తెలంగాణ - ఊట్కూర్

ఉపాధి హామీ పథకంలో పని చేస్తున్న కూలీలకు కనీస వసతులు కల్పించడం లేదని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల నాయకులు శంకర్ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని నిడుగుర్తి తాండ శివారులో ఉపాధి పని ప్రదేశాన్ని సందర్శించారు. పెండింగ్‌లో ఉన్న ఆరువారాల బిల్లులను వెంటనే విడుదల చేయాలన్నారు. వేసవిలో సమ్మర్ అలవెన్స్ 50శాతం బిల్లుల కలపాలని డిమాండ్ చేశారు. బడుగు బలహీన వర్గాలకు కొంత ఉపాధి కలిగిస్తున్న ఈ ఉపాధీ పథకానికి కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం బడ్జెట్ తగ్గిస్తున్నదని ఆందోళన వ్యక్తం చేశారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా రోజు కూలి రూ.600 ఇవ్వాలని డిమాండ్ చేశారు. గడ్డపార, పావడ, గంప తదితర పనిముట్లు ప్రభుత్వం వెంటనే సప్లై చేయాలన్నారు. ఉపాధి కూలీల సమస్యలపై ఏప్రిల్ 6న నారాయణపేట జిల్లా కలెక్టర్ ముట్టడి ఉంటుందని, ఉపాధి కూలీలందరూ అధిక సంఖ్యలో హాజరుకావాలని కోరారు.



గ్రామ పంచాయతీ మహిళా సిబ్బందికి చీరల పంపిణీ

నవ తెలంగాణ - మరికల్

మరికల్ మండల కేంద్రంలో గ్రామపంచాయతీ కార్యాలయంలో పనిచేస్తున్న మహిళా సిబ్బందికి గురువా రం రంజాన్ పండుగను పురస్కరించుకొని నారాయణపేట జిల్లా ఎన్ఎస్‌యూఐ (నేషనల్ స్టూడెంట్స్ యూనియన్ ఆఫ్ ఇండియా) కమిటీ సభ్యులు మరికల్ మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అన్వర్ ఆధ్వర్యంలో చీరల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మహమ్మద్ అన్వర్ మాట్లాడుతూ రంజాన్ పండుగ సందర్భంగా గ్రామపంచాయతీ సిబ్బందికి ఉచితంగా చీరలను పంపిణీ చేయడం జరిగిందన్నారు.

